


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 78 | గురువారం 17 - 4 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 78 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 17 THURSDAY APRIAL 2025 PAGES : 8 Rs :2-00

## 16వ ఆర్థిక సంఘానికి రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజంటేషన్

అమరావతి: రాష్ట్రానికి వచ్చిన 16వ ఆర్థిక సంఘానికి సీఎం చంద్రబాబు నాయుడు వివిధ అంశాలపై వీడియో ప్రజంటేషన్ ఇచ్చారు. వీటిలో ఏపీ ఏపీ వృద్ధికి అనుకూలతలు, స్వర్ణాంధ్ర-2047 విజన్, వినూత్న కార్యక్రమం పీ4 వంటి తదితర అంశాలు ఉన్నాయి.

**ఏపీ వృద్ధికి అనుకూలతలు..**

అతిపెద్ద తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ తూర్పు దేశాలకు గేట్‌వేగా ఉంది. 3 పారిశ్రామిక కారిడార్లు, విశాఖ-చెన్నయ్, చెన్నై-బెంగళూరు, బెంగళూరు-హైదరాబాద్ కారిడార్లు ఉన్నాయి. 6 పోర్టులు, 7 ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దేశ ఎగుమతుల్లో 5.8 శాతం రాష్ట్రం నుంచే అవుతున్నాయి. బ్లూ ఎకానమి, ఐటీ, నాలెడ్జ్ ఎకానమి, క్వాంటమ్ వ్యాలీ, డ్రోన్, ఐఓటీ, బ్లాక్ చెయిన్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో రాష్ట్రం ముందుంది. గ్రీన్ హైడ్రోజన్, సోలార్, అమోనియా... ఇలా గ్రీన్ ఎనర్జీకి ఏపీ హబ్‌గా ఉంది. అటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాలు అమరావతికి చేరువలో ఉన్నాయి. ఈ నాలుగు నగరాలను కలుపుతూ దక్షిణ భారతదేశం మరింత అభివృద్ధి చెందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తే వికసిత్ భారత్ లక్ష్యంలో భాగం అవుతుంది.

**స్వర్ణాంధ్ర-2047 విజన్..**

భారతదేశాన్ని 2047 కల్లా వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు విజన్ రూపొందించుకున్నాం. హెల్త్, వెల్త్, హ్యాపీ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. స్వర్ణాంధ్ర-2047 విజన్‌తో పది సూత్రాల ప్రణాళిక అమలు చేస్తున్నాం. ప్రతి కుటుంబానికి కనీస అవసరాలు తీర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ప్రతి ఒక్క కుటుంబానికి సొంతిళ్లు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, కుళాయి కనెక్షన్, వంటగ్యాస్, సమృద్ధిగా విద్యుత్ సరఫరా, హైస్పీడ్ ఇంటర్నెట్ అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అటు గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు, విద్యుత్ ఆదా చేసే వీధి లైట్లు, పాఠశాలలు, ఆరోగ్యకేంద్రాలు బలోపేతం చేసేలా చర్యలు చేపట్టాం.

**వినూత్న కార్యక్రమం పీ4..**

జీరో పావర్టీ లక్ష్యంగా సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను అత్యున్నత స్థానంలో ఉన్న 10 శాతం మంది సంపన్నులు ఆదుకునే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. సమాజంలో అసమానతలు తొలిగేలా చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. జనాభా వృద్ధిపైనా దృష్టి సారించాం.

**స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలు..**

ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధించి 2047 కల్లా 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఆంధ్రప్రదేశ్ అవతరించేలా కృషి చేస్తున్నాం. అలాగే తలసరి ఆదాయం 42,000 వేల డాలర్లకు చేరడంతో పాటు ఎగుమతులు 450 బిలియన్ డాలర్లు, సగటు జీవిత కాలం 85 ఏళ్లు, అక్షరాస్యత 100 శాతం సాధించడం, నిరుద్యోగ రేటు 2 శాతానికి మించకుండా అభివృద్ధి చెందేలా చూస్తున్నాం.

**రూ.40 లక్షల కోట్ల పెట్టుబడులు అవసరం..**

ప్రస్తుతం జీఎస్డీపీ రూ. 18.25 లక్షల కోట్లు ఉండగా... 2028-29 నాటికి రూ. 29.29 లక్షల కోట్లకు చేరుకోవాలనేది లక్ష్యం.



ఇది సాకారం కావాలంటే 2029 కల్లా రూ.40 లక్షల కోట్ల పెట్టుబడులు రావాల్సి ఉంది.

**2014-15 నాటికి వివిధ రంగాల వాటా..**

2014లో రాష్ట్ర విభజనతో ఆదాయ వనరులు అన్నీ తెలంగాణకు వెళ్లాయి. కేవలం ప్రాథమికరంగంపైన మాత్రమే ఆంధ్రప్రదేశ్ ఎక్కువ ఆధారపడాల్సి వచ్చింది. 2014లో ఏపీకి 31 శాతం ఆదాయం ప్రధానంగా వ్యవసాయ రంగం నుంచి వస్తే, తెలగాణ రాష్ట్రానికి 16 శాతం మాత్రమే ఆదాయం వచ్చింది. అలాగే పరిశ్రమల రంగం నుంచి ఏపీకి 25 శాతం, తెలంగాణకు 22 శాతం, సేవల రంగం నుంచి ఏపీకి 44 శాతం, తెలంగాణ 61 శాతం వాటా ఉంది.

**2023-24 నాటికి వివిధ రంగాల వాటా..**

2023-24 నాటికి ఏపీ ఆదాయంలో వ్యవసాయరంగం వాటా 34 శాతం ఉంటే, భారతదేశానికి 20 శాతం, తెలంగాణకు 15 శాతం ఉంది. ఏపీలో పరిశ్రమల రంగం వాటా 24 శాతం ఉంటే, భారతదేశంలో 26 శాతం, తెలంగాణలో 18 శాతం ఉంది. ఏపీలో సేవలరంగం వాటా 42 శాతం ఉంటే, భారతదేశంలో 54 శాతం, తెలంగాణలో 67 శాతం ఉంది.

**ప్రధాన ఆదాయ వనరు లేదు..**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి హైదరాబాద్ ప్రధాన ఆదాయ వనరుగా ఉండేది. రాష్ట్ర విభజనతో హైదరాబాద్ ఆదాయం ఏపీ కోల్పోయింది. దీంతో తెలంగాణకు ఆదాయంలో 75 శాతం హైదరాబాద్ నుంచే వస్తోంది. ఇది తెలంగాణ వృద్ధికి, తలసరి ఆదాయం పెరుగుదలకు, ఏపీ వెనకబాటు తనానికి కారణమైంది.

**జీఎస్డీపీలో రాష్ట్ర సొంత ఆదాయం తక్కువ..**

దేశంలోని ముఖ్యమైన రాష్ట్రాలతో పోల్చుకుంటే జీఎస్డీపీలో రాష్ట్ర సొంత ఆదాయ వనరుల శాతం ఏపీలో తక్కువగా ఉంది. ఏపీలో 6.48 శాతం ఉంటే, తెలంగాణలో 9.51 శాతం, కేరళలో 8.49 శాతం, మహారాష్ట్రలో 7.93 శాతంగా ఉంది.

**విభజనతో నష్టం-పంపకాలు పెండింగ్..**

విభజనతో జాతీయ సంస్థలు, విద్య-వైద్య సంస్థలు, భారత ప్రభుత్వ సంస్థలు ఏపీకి లేకుండా పోయాయి. విభజన చట్టం షెడ్యూల్ 9 ప్రకారం 91 ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లకు సంబంధించి రూ.1.63 లక్షల కోట్లు, అలాగే షెడ్యూల్ 10 కింద ఉన్న 142 సంస్థలకు చెందిన రూ.39,191 ఆస్తుల పంపకం అంశం రెండు రాష్ట్రాల మధ్య విభజన జరిగి పదేళ్లవుతున్నా ఇంకా పెండింగ్‌లోనే ఉంది.

## తిరుమల గోశాలను పరిశీలించిన సీపీఐ నారాయణ



అమరావతి: తిరుమలలోని ఎస్వీ గోశాలలో వందకు పైగా ఆవులు మరణించాయంటూ వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించిన సంగతి తెలిసిందే. భూమన వ్యాఖ్యలను కూటమి నేతలు ఖండించారు. ఈ క్రమంలో తిరుమల గోశాలను సీపీఐ నారాయణ పరిశీలించారు. గోవుల ఆరోగ్య పరిస్థితి, దాణాపై ఆరా తీశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీ గోశాలలో సిబ్బంది నిర్లక్ష్యం ఎక్కడా లేదని సీపీఐ నారాయణ అన్నారు. ప్రతినిత్యం గోవులను వైద్యులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గోవులకు కావాల్సినంత దాణా ఉందని... ఆవులన్నీ పుష్టిగా ఉన్నాయని తెలిపారు. గోశాలను వైసీపీ రాజకీయాలకు వాడుకోవడం కరెక్ట్ కాదని అన్నారు. టీటీడీ గౌరవం తగ్గేలా మాట్లాడవద్దని సూచించారుగోశాల మాజీ డైరెక్టర్ హరినాథరెడ్డిపై ఎన్నో ఆరోపణలు ఉన్నాయని... ఆయనను సస్పెండ్ చేయడం కాదు, విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. గతంలో గోవులకు పురుగుల దాణా పెట్టారని మండిపడ్డారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల నుంచి హరినాథరెడ్డి కమీషన్లు తీసుకునేవారని ఆరోపించారు.

## ఒక రోజు ముందే విచారణకు వస్తానంటూ సిట్‌కు సమాచారం పంపిన విజయసాయిరెడ్డి



అమరావతి: వైసీపీ హయాంలో భారీ లిక్కర్ స్కామ్ జరిగిందంటూ కూటమి నేతలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై కేసు కూడా నమోదయింది. మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కూడా ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. విచారణకు హాజరు కావాలంటూ విజయసాయికి ఏపీ సిట్ నోటీసులు పంపింది. ఈ నెల 18న విచారణకు హాజరు కావాలంటూ విజయసాయికి సిట్ అధికారులు నోటీసులు పంపారు. అయితే, ఒక రోజు ముందుగానే అంటే రేపు విచారణకు విజయసాయి హాజరుకాబోతున్నారు. ఈ మేరకు సిట్ అధికారులకు విజయసాయి సమాచారం అందించారు. 17న విచారణకు హాజరవుతానని సమాచారం పంపారు. 18న తనకు ఇప్పటికే నిర్ణయించిన కార్యక్రమం ఉందని... అందువల్ల రేపు విచారణకు వస్తానని తెలిపారు. విజయసాయి విన్నపానికి సిట్ అధికారులు ఓకే చెప్పారు. రేపు విచారణకు రావాలని ఆయనకు సిట్ అధికారులు సమాచారం పంపారు.

## త్వరలో రాజకీయాల్లోకి వస్తా: రాబర్ట్ వాద్రా

న్యూఢిల్లీ : త్వరలో తాను రాజకీయాల్లోకి వస్తానని రాబర్ట్ వాద్రా స్పష్టం చేశారు. హర్యానా భూ ఒప్పందానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణను ఎదుర్కొంటున్నారు. వరుసగా రెండో రోజు ఈడీ అధికారుల ఎదుట విచారణకు హాజరైన అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గాంధీ కుటుంబంలో భాగం కావడం వల్లే తనను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు.ప్రజల కోసం నిత్యం పోరాడే గాంధీ కుటుంబంలో తాను భాగమని అన్నారు. దాని కారణంగానే తనను, తన కుటుంబాన్ని బీజేపీ లక్ష్యంగా చేసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కూడా ఛార్జ్‌షీట్ దాఖలు చేశారని గుర్తు చేశారు. బీజేపీ తమను ఎంతగా ఇబ్బంది పెడితే అంతలా తాము బలపడతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఎదురయ్యే ప్రతి సవాలును ఎదుర్కొని ముందుకు సాగుతామని వాద్రా అన్నారు. ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం సరికాదని హితవు పలికారు. ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపే వారిపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రభుత్వ రంగ సంస్థలను దుర్వినియోగం చేస్తే, ఆ




సంస్థలను ప్రజలు విశ్వసించరని ఆయన అభిప్రాయపడ్డారు. తాను బీజేపీలో ఉండి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని వ్యాఖ్యానించారు. ప్రజలు తనతో ఉన్నారని, త్వరలో రాజకీయాల్లోకి రావాలనుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ఈ కేసులో హర్యానా ప్రభుత్వం తనకు క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. విచారణలో భాగంగా ఈడీ ఇప్పుడు అడుగుతున్న ప్రశ్నలకు తాను 2019లోనే సమాధానం ఇచ్చానని తెలిపారు. మళ్లీ ఇప్పుడు అవే ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు.

## అమరావతిలో శాశ్వత సెక్రటేరియట్ పై కీలక అడుగు..

అమరావతి: ఏపీలో రాజధాని అమరావతి నిర్మాణం విషయంలో పట్టుదలగా ఉన్న కూటమి ప్రభుత్వం ఇవాళ కీలక అడుగు వేసింది. ఇప్పటికే రాజధాని అమరావతిలో ఏయే నిర్మాణాలు చేపట్టాలన్న అంశాన్ని ఖరారు చేసిన ప్రభుత్వం.. ఇవాళ వాటి విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. రాజధానికి అత్యంత కీలకమైన శాశ్వత సచివాలయ నిర్మాణం విషయంలో ప్రభుత్వం ఇవాళ తొలి అడుగు వేసింది. ఈ మేరకు సీఆర్డీయే నుంచి ప్రకటన వెలువడింది.



అమరావతి రాజధానిలో సచివాలయ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ ఇవాళ టెండర్లు పిలిచింది. సచివాలయానికి 4 టవర్లు, హెచ్‌వోడీ కార్యాలయం నిర్మాణానికి టెండర్లు పిలిచారు. హెచ్‌వోడీ టవర్ నిర్మాణానికి రూ.1,126 కోట్లకు టెండర్ పిలిచారు. అలాగే సచివాలయం 1, 2 టవర్ల కోసం రూ.1,897 కోట్లతో మరో టెండర్ పిలిచారు. సచివాలయం 3,4 టవర్ల కోసం రూ.1,664 కోట్లతో ఇంకో టెండర్ జారీ చేసారు. మొత్తం 5 టవర్లను రూ.4,668 కోట్ల వ్యయంతో సీఆర్డీయే చేపట్టనుంది.మే 1న సచివాలయ, హెచ్?వోడీ టవర్లకు సీఆర్డీఏ టెక్నికల్ బిడ్లు తెరవనుంది. అనంతరం ఫైనాన్షియల్ బిడ్లు కూడా పూర్తి చేసి కాంట్రాక్టర్లకు వీటి నిర్మాణ బాధ్యతలు అప్పగించబోతోంది. దీంతో శాశ్వత సచివాలయం, హెచ్వోడీ కార్యాలయం నిర్మాణాలు పూర్తయిపోతాయి. త్వరలోనే మిగతా నిర్మాణాలకు కూడా టెండర్లు పిలిచేందుకు సీఆర్డీఏ సిద్ధమవుతోంది. ఈ మేరకు వరుస ప్రకటనలు రాబోతున్నట్లు తెలుస్తోంది. మే 2న ప్రధాని మోడీ రాకకు ముందే రాజధానిలో నిర్మాణాలపై క్లారిటీ రానున్నట్లు తెలుస్తోంది.గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో అమరావతిలో కీలక నిర్మాణాలు చేయలేకపోయారన్న విమర్శలు ఎదుర్కొన్న సీఎం చంద్రబాబు ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజధాని నిర్మాణం పూర్తి చేసి ఎన్నికలకు వెళ్లాలని పట్టుదలగా ఉన్నారు. ఇందులో భాగంగా రెండో విడత భూసేకరణ లేదా సమీకరణకు కూడా సిద్ధమవుతున్నారు. అమరావతిలో ఎయిర్ పోర్టు సహా ఇతర నిర్మాణాలన్నీ చేపట్టాలంటే భారీగా భూసేకరణ అవసరం ఉంది. త్వరలో వీటిపైనా కీలక నిర్ణయాలు తీసుకోబోతున్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఎడిటోరియల్

## ప్రభుత్వాలే సుప్రీం

అక్కడ వేరొకరు గనుక ఉండివుంటే, ఇన్నిమాటలు పడ్డాక కూడా ఇంకా ఆ కుర్చీని పట్టుకొనివేలాడేవారు కాదు. తమిళనాడు గవర్నర్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు తరువాత ఈ తరహా వ్యాఖ్యలు అనేకం వినబడుతున్నాయి. రవి తక్షణమే రాజీనామా చేయాలని డిఎంకె నాయకులు అనడమే కాదు, ఇంకా కొనసాగడం ఆయనకంటే ఆ పదవికే అవమానకరమన్న వ్యాఖ్యలు ప్రజాస్వామికవాదులనుంచి, రాజ్యాంగం మీద గౌరవాభిమానాలున్నవారినుంచి కూడా వినబడుతున్నాయి. న్యాయస్థానాలనుంచి ఈ తరహా తీర్పులు, కఠిన వ్యాఖ్యలు నిజంగానే విపక్షపాలిత గవర్నర్లను అవమాన భారంతో కుదిపేయగలిగితే రవి వంటివారి ఆవిర్భావమే ఉండేది కాదు. గవర్నర్ స్థాయిలో ఉన్నవారికి రాజ్యాంగబద్ధంగా నడుచుకోమని పదేపదే చెప్పాల్సిరావడం నిజానికి సర్వోన్నత న్యాయస్థానానికే పెద్ద పరీక్షఇది తమిళనాడు గవర్నర్‌కు మాత్రమే పరిమితమైన తీర్పు కాదు. విపక్షపాలిత రాష్ట్రాల్లో రవి తరహా గవర్నర్లు పెడుతున్న బాధలను అనుభవిస్తున్న పార్టీలకు ఈ తీర్పు ఎక్కడలేని శక్తినీ, ఉత్సాహాన్నీ ఇచ్చింది. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలకు, రాష్ట్రాలకు అతీతులమన్న తరహాలో వ్యవహరిస్తున్న గవర్నర్లకు ఘాటైన హెచ్చరిక ఇది. వారి అధికారాలను, పరిధినీ, పాటించాల్సిన ధర్మాన్నీ గుర్తుచేస్తూ, లక్ష్మణరేఖ దాటవద్దని చెబుతున్న తీర్పు ఇది. రాజ్యాంగం ఆశయాలను ఎత్తిపడుతూ, ఫెడరల్ వ్యవస్థను పునాది దిట్టం చేసేందుకు ఈ తీర్పు ఉపకరిస్తుంది. ఓ పది బిల్లులను రాష్ట్రపతికి నివేదించడంలో సదరు గవర్నర్ కుట్రను తప్పుబట్టడానికే సుప్రీంకోర్టు పరిమితం కాలేదు. నిర్దిష్టకాలపరిమితిలో ఆమోదించకుండా, శాసనసభ రెండోసారి పంపినా సంతకం చేయకుండా ఆ గవర్నర్ కుట్రలు చేసిన బిల్లులమీద సుప్రీంకోర్టే నిర్ణయం తీసుకుంది. గవర్నర్ చర్యలన్నింటినీ రద్దుపరిచి, 142వ అధికరణద్వారా తనకు దఖలుపడిన ప్రత్యేకాధికారాలను అందుకు వినియోగించుకుంది. అసెంబ్లీ రెండవసారి పంపిన బిల్లులను సైతం ఆమోదించకుండా, వాటిని రాష్ట్రపతికి నివేదించి గవర్నర్ అతితెలివి ప్రదర్శిస్తే, దానినే గడువుగా తీసుకొని ఆ బిల్లులు గవర్నర్ ఆమోదం పొందినట్టుగా కోర్టు నిర్ధారించడం సముచితమైన చర్య. దుష్ట చేష్టలను వమ్ముచేయాలన్నా, కృత్రిమ సంక్షోభాలను పరిష్కరించాలన్నా ఈ తరహా సాహసోపేతమైన నిర్ణయాలు తప్పవు. ఇలా, గవర్నర్ ఆమోదం లేకుండా బిల్లులు చట్టాలు కావడం బహుశా ఇదే మొదటిసారి కావచ్చు.బిల్లు ఆమోదానికి నిర్దిష్ట కాలపరిమితి లేకపోవడం రవి తరహా గవర్నర్లకు అధికారపక్షాన్ని వేధించడానికి బ్రహ్మాస్త్రంలాగా ఉపకరిస్తోంది. ఇప్పుడు, ఆమోదానికీ, తిరస్కారానికీ, రాష్ట్రపతి నివేదనకు కాలపరిమితులు విధించడం, ఏ ముచ్చటైనా మూడునెలల్లో జరగాలని కోర్టు శాసించడం బాగుంది. మళ్ళీ తనముందుకు మరోమారు యథాతథంగా వచ్చిన బిల్లును నెలరోజుల్లోగానే ఆమోదించాలనడం, ఆమోదం పొందినట్టుగానే పరిగణించాలనడం సముచితంగా ఉంది. ఈ కాలపరిమితులను దాటితే గవర్నర్ల చర్యలు న్యాయసమీక్షకు నిలవాల్సివస్తుందన్న హెచ్చరిక అవసరమైనదే. రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్న రవివంటివారి వల్లనే ఆ ఉన్నత వ్యవస్థకు సర్వోన్నత న్యాయస్థానం ఇలా గడువులు విధించాల్సి వచ్చింది. ఇప్పటికే పలుమార్లు హితవులు చెప్పినా, హెచ్చరించినా నడవడిక మార్చుకోకుండా రాజ్యాంగాతీత శక్తులుగా తయారైనవారిని ఇలా దారికితేవాల్సి వస్తున్నది.కేంద్రప్రభుత్వం నియమించే గవర్నర్లకంటే, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలే ఉన్నతమైనవని కోర్టు తేల్చింది. మీకు వీటో అధికారాలు లేవు అంటూ, రాష్ట్ర ప్రభుత్వాలకు, వాటిని ఎన్నుకున్న ప్రజలకు గవర్నర్‌లు జవాబుదారీగా ఉండాల్సిందేనని స్పష్టంచేసింది. తాము ఏదో పైనుంచి దిగివచ్చినట్టుగా, ప్రత్యేకాధికారాలు ఉన్నట్టుగా వ్యవహరిస్తూ, ఎన్నికల్లో నెగ్గివచ్చిన విపక్షపార్టీల ప్రభుత్వాలను ఇరకాటంలో పెడుతున్న గవర్నర్లకు ఈ తీర్పులో సరిపడినన్ని చీవాట్లున్నాయి. రాజ్యాంగస్ఫూర్తితో పనిచేయాలని, రాష్ట్ర ప్రభుత్వాలకు మిత్రుడిగా, మార్గదర్శిగా వ్యవహరించాలంటూ చెప్పిన బోలెడు హితవులూ ఉన్నాయి. ప్రజాస్వామ్యానికీ, సమాఖ్యవ్యవస్థకు సత్తువనిచ్చే తీర్పు ఇది. రవి తరహాలో పార్టీ కార్యకర్తల్లాగా వ్యవహరించే గవర్నర్లందరికీ చెంపపెట్టు. అటువంటి వారికి వెన్నుదన్నుగా నిలుస్తూ, భుజం తట్టి ప్రోత్సహిస్తూ, ప్రమోషన్లు ఇస్తున్న ఢిల్లీ పెద్దలకు ఎదురుదెబ్బ.

# అగ్ని ప్రమాద బాధితునికి ఆర్థిక చేయూత నందించిన ఫ్రెండ్స్ "ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్"



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 16 : ఆపదలో ఉన్నవారికి ప్రతి ఒక్కరు సహాయం అందించి బాధితులకు అండగా నిలవాలని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు.బాపట్ల మండలం మూరుకుండపాడు గ్రామానికి చెందిన బెజ్జం ఉషారాణి కి చెందిన పూరిళ్లు ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించి కట్టుబట్టలతో రోడ్డు పై ఉండటంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాధితులకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ సహకారాలతో అనేక ఇబ్బందులలో ఉన్న బాధితులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు.రాత్రి సమయంలో అగ్నిప్రమాదం సంభవించి నివాసంలో ఉన్న అన్ని వస్తువులు కాలిపోయి ఇబ్బందులు పడుతున్న బాధితురులకు కొంత మేర అండగా నిలిచామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి,షేక్ సుభాని,నరాలశెట్టి నాగరాజు,మద్దిబోయిన గోపి, నల్లపాటి కిషోర్, యర్రంశెట్టి పవన్, బండ్రెడ్డి అంకమ్మరావు, పులిపాటి రాజు, యాశం రాజా రమేష్, సుబ్బారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 1వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజలిచ్చిన అర్జీలపై యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఏప్రియల్ 16 : చినగంజాం మండలం చిన్న కొత్త గొల్లపాలెం గ్రామంలో రూ.3.67కోట్లతో సిసి రోడ్లు నిర్మించనున్నట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఆ గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలపై వివిధ శాఖల జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారంలో భాగంగా సిసి రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని కలెక్టర్ చెప్పారు. ఈనెల 1వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించిన నేపథ్యంలో ఆ గ్రామంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సీఎంకి ప్రజలిచ్చిన అర్జీలను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన మేలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే శరవేగంగా సర్వే పూర్తి చేసి, పంచాయితీలో తీర్మానాల అనంతరం సిసి రోడ్లు మంజూరు చేశామన్నారు. తక్షణమే సిసి రోడ్లు నిర్మించాలని పిఆర్ ఈఇని ఆదేశించారు. 17 గృహాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేశామని త్వరగా నిర్మించాలన్నారు. మూడు గృహాలకు నాలుగు రోజుల క్రితమే విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామన్నారు. ఆరు సబ్ స్టేషన్లు కావాలని ప్రజల నుంచి వినతులు వచ్చాయని, వాటికి భూమి గుర్తించాలన్నారు. 28 గ్యాస్ కనెక్షన్లు కావాలని వచ్చిన అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకొని తక్షణమే మంజూరు చేయాలన్నారు. 304 గృహాలు ఉండగా వాటన్నింటికీ బలజీవన్ మిషన్ కింద కొళాయి కనెక్షన్లు ఇవ్వాలని ఆదేశించారు. ఆ కుటుంబాలన్నింటికీ సూర్య ఘర్ పథకం కింద సౌర విద్యుత్తు సౌకర్య కల్పించాలన్నారు. పక్కా గృహాలు కావాలని 91 మంది నుంచి దరఖాస్తులు వచ్చాయని, వాటిని తక్షణమే పరిశీలించి వేగంగా మంజూరు చేయాలన్నారు. 304 గృహాలకు ఎస్ఎఫ్ఎల్ ద్వారా అంతర్జాలం(ఇంటర్నెట్) సౌకర్యం కల్పించాలన్నారు. చెత్త సంపద కేంద్రానికి రెండు సెంట్ల భూమి కేటాయించి, ఉపాధి హామీ పథకం నిధులతో షెడ్ నిర్మించాలన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణ పనులు రెండు రోజుల్లో ప్రారంభించాలన్నారు. ఆ గ్రామంలో రెండు బంగారు కుటుంబాలను గుర్తించామని, మార్గదర్శిల ద్వారా ఆ కుటుంబాలకు చేయూ తనందిస్తామన్నారు. స్వయం ఉపాధి పథకం కింద ఆరు కుటుంబాలకు బిసి కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేశామని, వారంలో లబ్ధిదారులకు యూనిట్లు అందుతాయన్నారు. మరో ఆరుగురికి స్వయం ఉపాధి పథకం కింద యూనిట్లను మంజూరు చేయాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పించన్లు ఇవ్వాలని ప్రజల నుంచి దరఖాస్తులు వచ్చాయని, అర్హులైన వారందరికీ త్వరలోనే పించన్లు వస్తాయన్నారు. అంబేద్కర్ సామాజిక భవనాలు కావాలని మార్టూరు, చినగంజాం, పర్చూరు, ఇంకొల్లు, కారంచేడు, యద్దనపూడి మండలాల నుంచి అర్జీదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి కి వినతి పత్రాల ద్వారా కోరినట్లు చెప్పారు. అంబేద్కర్ సామాజిక భవనాల కొరకు అవసరమైన భూమిని రెండు రోజుల్లో గుర్తించాలని ఆర్డిఓ లను ఆదేశించారు. ఈ సమావేశంలో కె శ్రీనివాసరావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తనిఖీల కాలం..!

## వార్షిక తనిఖీల్లో భాగంగా..కృత్తివెన్ను, మచిలీపట్నం పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన ఏలూరు రేంజ్ ఐజిపి



**మచిలీపట్నం,:**

వార్షిక తనిఖీల్లో భాగంగా ఏలూరు రేంజ్ ఐ.జి.పి జి.వి.జి.అశోక్ కుమార్ ఐపీఎస్ మచిలీపట్నం సబ్ డివిజన్ పరిధిలోని కృత్తివెన్ను, మచిలీపట్నం పోలీస్ స్టేషన్లలో తనిఖీ నిర్వహించారు. బుధవారం నాటి ఈ వార్షిక తనిఖీల్లో ఐజిపి తో పాటు కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, ఐపీఎస్., బందరు డిఎస్పి సిహెచ్ రాజా, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. కృత్తివెన్ను పోలీస్ స్టేషన్ తనిఖీకి విచ్చేసిన ఐ.జి.పికి పోలీసు అధికారులు మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలకగా, సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు.మచిలీపట్నం పోలీస్ స్టేషన్ తనిఖీ చేయడానికి ముందు ఐ.జి.పి, ఎస్పీ, బందరు డిఎస్పి తో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో గల పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. మొదటగా పోలీస్ స్టేషన్ల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. స్టేషన్ చుట్టుపక్కల ఉన్న పరిసరాలను చూసి ఎల్లవేళలా పోలీస్ స్టేషన్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం స్టేషన్ లో ఉంటే సిబ్బందిలో పని ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. పోలీస్ స్టేషన్ నిర్వహిస్తున్న ప్రతి రికార్డును క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ గా ఉంచుకోవాలని, ప్రతి అంశాన్ని రికార్డులలో నమోదు చేసుకోవడం తప్పనిసరి అని, రికార్డులు అప్డేట్ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని తెలిపారు. రికార్డ్, పోలీస్ స్టేషన్ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తపరిచారు. పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందితో ముఖాముఖి మాట్లాడి వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నది తెలుసుకున్నారు. వారి కుటుంబ నేపథ్యం, విద్యార్హతలు, పోలీస్ శాఖలోకి రావడానికి కారణం, వారి ఆశయాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఐ.జి.పి మాట్లాడుతూ..పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యను సామరస్యంగా విని సమస్య పరిష్కారమయ్యేలా వారితో మెలగాలని తెలిపారు. పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేసి ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, గుడ్ ట్రైల్ మానిటరింగ్ ద్వారా కేసులలో శిక్షణ శాతం పెంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాల కేసులలో ప్రాపర్టీ రికవరీ శాతం పెంచాలని, అనుమానాస్పద వ్యక్తుల యొక్క ఫింగర్ ప్రింట్ సేకరించి వారి గత నేరచరిత్ర గూర్చి వాకబు చేయాలి. పాత, కొత్త నేరస్థులపై నిరంతర నిఘా ఉండాలని తెలిపారు. మత ఘర్షణలకు ఆస్కారం లేకుండా, మతసామరస్యానికి విఘాతం వాటిల్లకుండా ప్రత్యేక చర్యలు చేపడుతూ.. ప్రశాంత వాతావరణంలో కార్యక్రమాలు జరిగేలా చూడాలి. ప్రతి గ్రామ పరిధిలో పల్లెనిద్రలు చేస్తూ సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకుని గొడవలకు ఆస్కారం లేకుండా చూడాలని తెలిపారు. మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలను కట్టడి చేయడానికి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో శక్తి ఆప్ గురించి , వారి కి గల రక్షణ చట్టాల గురించి శక్తి టీం బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీసువారి సహాయాన్ని పొందేలా వారిలో ధైర్యాన్ని నింపాలన్నారు. మహిళలపై జరిగే నేరాలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి తక్షణమే వారికి న్యాయమందించే దిశగా కృషి చేయాలన్నారు. నేరం జరిగేందుకు అవకాశం ఉన్న ప్రతి ప్రదేశాలలో, వాణిజ్య సముదాయాలు, నిర్మానుష ప్రదేశాలలో సీసీ కెమెరాలు అమర్చేలా చూడాలని తెలిపారు. ఆర్థిక నేరాల కట్టడికి %ూసమీూ% వినియోగం, సీసీ కెమెరాలు అమర్చుకోవడం వంటిది చేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలి. మరి ముఖ్యంగా సైబర్ నేరాల నియంత్రణకి సామాజిక మధ్యమాల వినియోగం, ఓటీపీ ఫ్రాడ్స్, బ్యాంక్ మోసాల గూర్చి ప్రజలలో చైతన్య తీసుకురావాలి. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కొరడా ఝులిపిస్తూ నిరంతర పర్యవేక్షణ చేస్తూ, మద్యం సేవించే వారిపై కేసులో నమోదు చేయాలని తెలియజేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో నాటుసార తయారీ ఆనవాళ్లు లేకుండా చూడాలని, గతంలో నాటు సారా తయారీ దారులను పిలిచి వారితో మాట్లాడి నాటు సారా తయారీ, వినియోగం, విక్రయాలు వంటివి లేకుండా చూడాలని తెలిపారు.డ్రోన్ కెమెరాల వినియోగం మరింత పెంచుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆనవాయితీగా జరిగే జాతరలు, ఉత్సవాలను పర్యవేక్షణ చేస్తూ, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు, అవాంఛనీయ శక్తుల ఆగడాలకు అవకాశం లేకుండా పటిష్ట నిఘా ని ఏర్పాటు చేయాలి. నేటి కాలంలో ఎక్కువగా జరుగుతున్న రహదారి ప్రమాదాలలో ద్విచక్ర వాహనం వినియోగించే వారే అధికం హెల్మెట్ ధరించకపోవడం వలన చాలామంది మృత్యువాత పడుతున్నారు. కావున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమైన కూడళ్ళు, జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాలలో డ్రోన్ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ చేయిస్తూ, ఎప్పటికప్పుడు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రహదారి ప్రమాదాలను నివారించేందుకు భద్రతా ప్రమాణాలు ప్రతి ఒక్కరు పాటించేలా చూడాలని, ప్రమాదాలు అధికంగా జరిగే ప్రదేశాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి ఆ ప్రదేశాలలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం, రేడియం స్టిక్కర్స్ తో కూడిన ప్లాస్టిక్ డ్రమ్ములు, బార్గేట్స్ ఏర్పాటు చేయడం వంటివి చేసి ప్రమాదాలను నివారించాలి.సిబ్బందికి ఎప్పటికప్పుడు ట్రాఫిక్ కంట్రోల్ పై శిక్షణ తరగతులు నిర్వహిస్తూ, పదవీ విరమణ చేసిన పోలీస్ ఆఫీసర్స్ తో ముఖ్యమైన సూచనలు చేయించేలా చర్యలు చేపట్టాలన్నారు.ట్రాఫిక్ నియమ నిబంధనలపై ప్రజల్లో అవగాహన కల్పించేలా ప్రత్యేక చొరవ చూపిస్తూ, వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా చర్యలు చేపట్టాలి. అవసరం మేరకు జరిమానాలు విధిస్తూ హెల్మెట్ యొక్క ప్రాధాన్యాన్ని తెలియజేయాలన్నారు.పోలీస్ శాఖలో ఉద్యోగ



బాధ్యతలు నిర్వహించడం అనేది ఒక యజ్ఞం వంటిదని అనుకూల, ప్రతికూల పరిస్థితులను అర్థం చేసుకుంటూ, సమయస్ఫూర్తిగా వ్యవహరించాలని తెలిపారు. విధులు నిబద్ధతగా నిర్వర్తించాలంటే ఆరోగ్యమనేది ముఖ్యమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెడుతూ, రోజువారి దినచర్యలో వ్యాయామం ఒక అలవాటుగా చేసుకోవాలని, తద్వారా భవిష్యత్తులో వచ్చే అనేక అనారోగ్య సమస్యలను దూరంగా ఉంచగలమని తెలిపారు.

# “శ్రీకృష్ణ గీతా అనుగ్రహ” పురస్కారం ప్రదానం

కాకినాడ (రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 16 : ఆధ్యాత్మిక రంగంలో గత 15 సంవత్సరాలుగా విశేష కృషి చేస్తున్న తత్వవాద తెలుగు ఆధ్యాత్మిక మాసపత్రిక ప్రధాన సంపాదకులు పండితులు విద్వాన్ బి.ఇ. నాగేంద్రాచార్ ను శ్రీకృష్ణ గీత అనుగ్రహ బిరుదుతో ఉడిపి శ్రీ పుత్తిగమఠ పీఠాధిపతులు శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ మధ్వ మతంతో పాటు సామాజిక విషయాలపై విశ్లేషణాత్మకమైన వ్యాసాలను తత్వవాద పత్రిక ద్వారా ప్రజలకు అందిస్తూ ఎంతో అవగాహన కల్పిస్తున్నారని కొనియాడారు. వివిధ పీఠాధిపతులకు ప్రియమైన శిష్యునిగా నాగేంద్ర ఆచార్ గుర్తింపు పొందడమే. కాక స్వామీజీల విషయాలకు ప్రచారం కల్పించడంలో తీసుకుంటున్న శ్రద్ధ అభినందనీయమని అన్నారు. గత అయిదు దశాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన తత్వవాద మాసపత్రిక సంపాదక బాధ్యతను స్వీకరించి దశాబ్దన్నర కాలంలో దేశ విదేశాలలో మాధ్వ గృహస్థుల అభిమానాన్ని చురుకున్నారని అభినందించారు. ఎంతో క్లిష్టమైన అంశాలను సైతం శాస్త్రీయ దృక్పథంలో వివరించడం మరియు వాటికి గ్రంథాలను ప్రస్తావించడం లో నాగేంద్ర ఆచార్ తీసుకుంటున్న శ్రద్ధ మధ్వమత ఔన్నత్యాన్ని పెంచేదిగా ఉ ందని స్వామీజీ అన్నారు. రెండు తెలుగు



రాష్ట్రాలతో పాటు భారతదేశంలో ఉన్న స్వామీజీలు, పండితులు, ప్రజల అభిమానాన్ని నాగేంద్ర ఆచార్ సంపాదించుకోవడం గొప్ప విషయంగా స్వామీజీ ఆశీర్వదించారు. శ్రీకృష్ణ గీతానుగ్రహ బిరుదుతో సత్కరించడం జరిగిందని అన్నారు. ఉడిపి శ్రీకృష్ణుని అనుగ్రహంతో మరింతగా ఆధ్యాత్మిక సేవను కొనసాగించాలంటూ ప్రత్యేకంగా ఆశీర్వదించారు.ప్రతిష్టాత్మక బిరుదును స్వీకరించిన తత్వవాద సంపాదకులు నాగేంద్ర ఆచార్ మాట్లాడుతూ గురువుల సేవ ద్వారా సమాజానికి తన బాధ్యతగా అనేక భగవంతుని విషయాలను వివరించడమే తన జీవిత లక్ష్యంగా నిర్దేశించుకున్నానని చెప్పారు. బిరుదు తో పాటు శ్రీకృష్ణుని డాలర్ సహిత తులసి సువర్ణమాలను స్వామీజీ బహుకరించడం భగవంతుని ప్రసాదంగా భావిస్తున్నానని తన జన్మ ధన్యమైందని నాగేంద్ర ఆచార్ భక్తి పూర్వక ప్రణామాలను అర్పించుకున్నారు. నేటితరం వారికి ధర్మసందేహాలు అనేకం ఉ త్పన్నమవుతున్నయని వాటిని శాస్త్రీయ, పురాణ మరియు ఆధ్యాత్మిక అంశాలతో వివరిస్తూ వ్యాసాలను తత్వవాద మాసపత్రిక ద్వారా అందించడం జరుగుతోందని దీనివల్ల మధ్వగృహస్తులు సందేహ నివృత్తి చేసుకుంటున్నారని చెప్పారు. తత్వవాద మాసపత్రిక ప్రధాన లక్ష్యమైన మధ్వ మత లక్ష్యాలను వివరించడం అని వ్యవస్థాపకుల ఆశయాలకు అనుగుణంగా వాటిని కొనసాగిస్తూ నా బాధ్యతలను నిర్వహిస్తున్న అని నాగేంద్ర ఆచార్ అన్నారు. ఇంతటి గొప్ప బిరుదుకు తనను ఎంపిక చేసి శ్రీకృష్ణ సన్నిధిలో అందజేయడం పట్ల స్వామీజీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు.తత్త్వవాద సంపాదకులు డాక్టర్ నాగేంద్ర ఆచార్ శ్రీకృష్ణ గీతా అనుగ్రహ అవార్డు ను అందుకోవడం పట్ల కాకినాడ మధ్వసభ సంయుక్త కార్యదర్శి, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ యాతగిరి పరశురామ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సందేశాన్ని శ్రీ నాగేంద్ర ఆచార్ కు పంపుతూ స్వామీజీల సేవలను భగవంతుని సేవగా భావించి క్రమం తప్పకుండా వారి విషయాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందించడంలో నాగేంద్ర ఆచార్ ఎంతో శ్రమిస్తున్నారని ప్రస్తావించారు. ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ తోపాటు అందరి పీఠాధిపతుల అభిమానము మరియు ఆశీర్వాదము పొందడం అంటే నాగేంద్ర ఆచార్ ధన్యులని అన్నారు. విద్వాన్ బి ఈ నాగేంద్ర ఆచార్ కు శ్రీ శ్రీకృష్ణ గీతా అనుగ్రహ బిరుదు రావడం పట్ల మధ్వ పురోహితులు యతగిరి మద్వేష్, మధ్వసభ కమిటి కార్యదర్శి కోపల్లె శేషగిరిరావు, ఉపాధ్యక్షులు తాడూరి రంగారావు, కోశాధికారి వేముగంటి రాము, టంకసాల సత్యనారాయణమూర్తి, జాగీర్దార్ ప్రేమ్ కుమార్, రాచూరి శేషగిరిరావు, ఉదయగిరి శేషగిరిరావు, పన్యాల బుజ్జి,మైలవరపు దీప్తి, తోపాటు అనేకమంది అభినందనలు తెలిపారు.

## ఇగ్నైటెడ్ హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో వీరేశలింగం 178వ జయంతి




కాకినాడ, (రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 16 : సజ్జన సమాజ్, ఇగ్నైటెడ్ హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో స్థానిక బోట్ క్లబ్ వద్ద కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జన సమాజ్ ఇంటర్నేషనల్ కాకినాడ జిల్లా అధ్యక్షులు కట్టమూరి రాజేష్ మాట్లాడుతూ తెలుగు జాతి నవయుగ వైతాళికుడు, స్త్రీ జనోద్ధారకుడు, సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు జీవితం నేటి యువతకు ఆదర్శం అన్నారు. వంద మాటలు చెప్పే కంటే ఒక సత్కర్మ చేసి చూపమని కందుకూరి అన్నారన్నారు. సత్కర్మలే దైవ ప్రసన్నతకు ముక్తికి ఆధారం అని సజ్జన సమాజ్ ఇంటర్నేషనల్ ఒకటవ సిద్ధాంతం కూడా బోధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విఠల్, దేవి పావని, సఫియ, రాజేష్, సలీం అర్జున్, రఖీబ్, సుధీర్, భాష, అఖిల్, ఆర్య తదితరులు పాల్గొన్నారు.

## సమకాలీన సమస్యలకు దర్పణం నాటక రంగం




కాకినాడ (రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 16 : విజ్ఞానాన్ని, వినోదాన్ని, మానసిక చైతన్యాన్ని ప్రసాదించే చక్కటి వేదిక నాటకమని గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలుగు నాటక రంగ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన నాటక రంగం విభిన్న కథాంశాలతో, సమకాలీన సమస్యలకు పరిష్కారాలను చూపుతూ ఒక దర్పణంగా నిలిచిందని అని అన్నారు. తెలుగు నాటక రంగంలో తొలి నాటక కర్త, తొలి దర్శకుడు, తొలి ప్రదర్శన కారుడు అయిన కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినోత్సవాన్ని తెలుగు నాటక రంగ దినోత్సవం గా 2007లో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్ణయించిందని అన్నారు. నాటకాలకు ఆదరణ తగ్గుతున్నప్పటికీ సజీవ కళారూపాలుగా నాటక సమాజాలు నిలుపుతూ సమాజ హితాన్ని మాత్రం మరువలేదని అన్నారు. సినిమాలతో పోలిస్తే వీరు తమ కళారూపాల ద్వారా సామాజిక రుక్మతులపై ప్రజల్లో చైతన్యం కల్పించడం విశేషమని సుబ్బారావు తెలిపారు. నాటక కళాకారుడు కూచి భాస్కర్ రామన్ మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగిగా సేవలు అందించిన తాను పదవి విరమణ అనంతరం పౌరాణిక నాటకాలలో భీష్ముడు, కృష్ణుడు, దుర్యోధనుడు వంటి పాత్రలను పోషించానని అన్నారు. ఈ సందర్భంగా కొన్ని పద్యాలను పాడి వినిపించారు. ట్రస్ట్ చైర్మన్ అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో నాటక కళాకారుడు కూచి భాస్కర రామ్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ నాయుడు, ఎస్. శ్రీ నగేష్, ఓం నమశ్శివాయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ వినతుల కార్యక్రమంకు విశేష స్పందన



కాకినాడ (రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 16 : కాకినాడ జిల్లా సామర్లకోట మండలం కొప్పవరం గ్రామం రాజ్యసభ సభ్యులు సానా సతీష్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజా దర్బార్ వినతులు స్వీకార కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.దర్బార్ లో తమ సమస్యలు తెలియజేసేందుకు కాకినాడ జిల్లాలో పలు ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.దర్బార్ లో బాధితులు తమ సమస్యలను వినతి పత్రం ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తోట నవీన్,పెంకె శ్రీనివాస్ బాబు, నులుకుర్తి వెంకటేశ్వరరావు,తలాటం హరీష్,వెన్నపూచక్రధర్ రావు,అరిగల శ్రీనివాసరావులు పాల్గొని అర్జీ దారుల నుండి వినతులను స్వీకరించారు.

## ఆదరణ లేని వృద్ధ మహిళలకు అలయన్స్ అండ: అలై వనుం శ్రీనివాసరావు



కాకినాడ (రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 16 : అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ రెయిన్బో క్లబ్,లవ్ టు సర్వ్ ఆధ్వర్యంలో రెయిన్బో క్లబ్ అధ్యక్షురాలు బాలాత్రిపుర సుందరి అధ్యక్షతన ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల నూకాలమ్మ మాన్యంలో నిరాధారమైన నిరుపేద మహిళలకు అండగా మేమున్నామంటూ మణికంఠ,మోహన్ సహకారంతో రెయిన్బో అధ్యక్షురాలు బాలాత్రిపుర సుందరి లవ్ టు సర్వ్ సభ్యులు వృద్ధ మహిళలకు ఆర్థిక సాయంతో పాటు ఈ ముగ్గురికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులు అందజేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సౌత్ మల్టిపుల్ కోశాధికారి వనుం శ్రీనివాసరావు పాల్గొని ఇలాంటి వృద్ధ మహిళలను ఆదుకోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరికీ ఉందని అన్నారు.ఈ సందర్భంగా రెయిన్బో క్లబ్ లవ్ టు సర్వ్ సభ్యులను అభినందిచారు.ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్,కుమారి తదితర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పారిశుధ్య కార్మికులపై మొండి వైఖరి విడనాడాలి

- ఆప్కాస్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింప చేయాలి
- ఏ ఐ టి యూ సి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్




కాకినాడ(రాయల్ జర్నలిజం)ఏప్రియల్, 16 : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కాకినాడ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు అధ్యక్షతన కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బుధవారం ఉదయం 10 గంటలకు మున్సిపల్ పారిశుధ్ద కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని నిరసన ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ముందుగా జిల్లా లేబర్ కార్యాలయం నుండి కొండయ్య పాలెం సెంటర్, శారదా దేవి గుడి మీదుగా కమిషనర్ కార్యాలయం వద్దకు ర్యాలీ ప్రదర్శన జరిగింది. ఆప్కాస్ కార్మికులకు వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింపచేయాలని, కుటుంబీకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నినాదాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తోకల ప్రసాద్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సంవత్సరకాలం పూర్తి కాకమునుపే మున్సిపల్ కార్మికులపై మొండి వైఖరి ప్రదర్శిస్తుందని ఆయన విమర్శించారు. ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయబోగా ఏ విధమైన నోటీసులు మంజూరు చేయకుండా 60 సంవత్సరాలు నిండిన కార్మికులను కాకినాడ కార్పొరేషన్ లో 13 మంది నుండి విధులకు నిలుపుదల చేయడమైనదని దానికి నిరసనగానే ఈరోజు కాకినాడ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా చేస్తున్నామని ఆప్కాస్, కాకినాడ స్పెషల్, టాయిలెట్ వర్కర్స్ తదితర కార్మికులకు రిటైర్మెంట్ వయసు పర్మనెంట్ ఎంప్లాయ్ వలే 62 సంవత్సరాలు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పూర్తిస్థాయిలో వర్తింపచేయాలని, రిటైర్మెంట్ అయినా లేదా మృతి చెందిన వారి కుటుంబీకులకు మొదట ప్రాధాన్యతగా వారికిఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని, మురికి కాలవలు తీయడం, కంపు కొడుతున్న చెత్త కుప్పల ఎత్తడం, మలినాలు వ్యర్థమైన పదార్థాలన్నీ శుభ్రం చేస్తూ 60 సంవత్సరాలు పాటు సుదీర్ఘంగా పనిచేసిన పారిశుద్ధ కార్మికుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి విడనాడి వారికి తక్షణమే రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింప చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ అయిన స్థానంలో కొత్తవారిని నియమించకపోవడం వల్ల ఆ పని భారం సానిటరీ ఇన్స్పెక్టర్లు, మేస్త్రిలు, సెక్రటరీ మోపుతూ కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని, జనాభా ప్రతిపదికన తగు సిబ్బంది లేకపోవడం వల్ల పారిశుధ్య పనులు కుంటి పడుతుందని, మెరుగైన పారిశుధ్యం కొరకు అదనపు సిబ్బందిని నియమి ంచాలని, అందులో రిటైర్మెంట్ అయిన వారి స్థానంలో వారి కుటుంబీకులకే మొదట ప్రాధాన్యతగాఉద్యోగ అవకాశాలు కల్పించి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన అన్నారు. కొత్తగా నియమించిన సిబ్బందిని శానిటేషన్ లో పని చేయించకుండా ఆఫీసులో పనులు నియమించడంతో శానిటేషన్ పనులు పెండింగ్లో ఉంటున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో జీవో నెంబర్ 15 వెనక్కి తీసుకొని తీసుకొని కార్మికులను కొనసాగించాలని ప్రసాద్ అన్నారు. ధర్నా అనంతరం నగరపల సంస్థ మేనేజర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు తుపాకుల లక్ష్మీనారాయణ, శ్రామిక మహిళా ఫారం నాయకురాలు పద్మ, బంగారు రాజేష్, బొబ్బిలి ఈశ్వరరావు, కౌలు శ్రీను, సత్యనారాయణ, లక్ష్మణ్, జనిపల్లి అప్పన్న, కటారి సత్యనారాయణ, ములికి సత్యనారాయణ, నిమ్మకాయల ఈశ్వరరావు, బంగారు హరికృష్ణ, రాళ్లపూడి వెంకన్న బాబు, బండి అప్పన్న తదితర 14 సర్కిల్లో ఉన్న మున్సిపల్ వర్కర్స్ పాల్గొన్నారు.

# క్యాన్సర్‌తో పోరాడుతూనే ఇంటర్‌లో సత్తా చాటిన బాలిక.. ఎన్ని మార్కులొచ్చాయో చూశారా?



కర్నూల్ : రెండేళ్ల క్రితం నుంచి బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతోంది ఆ విద్యార్థిని. క్యాన్సర్ మహమ్మారి వేధిస్తున్నా ఆమె మాత్రం తన కల వీడలేదు.. భయపడి వెరవలేదు. ఓవైపు చికిత్స తీసుకుంటూనే చదువుపై అసక్తి పెంచుకుంది. డాక్టర్ కావాలనే లక్ష్యంతో పట్టుదలతో ముందుకు అడుగులు వేస్తుంది. తాజాగా వెలువడిని ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఇంటర్ బైపీసీ ఫస్ట్ ఇయర్ పరీక్షల్లో మొత్తం 440 మార్కులకుగానూ ఏకంగా 420 సాధించి అందరినీ ఆశ్చర్యపరిచింది కర్నూలు జిల్లా గోనెగండ్లకు చెందిన సృజనామృత.10వ తరగతి చదివుతున్నప్పుడు అంటే.. 2023 సెప్టెంబరులో ఓ రోజు సృజనామృతకు ఉన్నట్లుండి బాగా గొంతునొప్పి వచ్చింది. మాట్లాడటం కూడా ఇబ్బందిగా మారింది. ఆ మరుసటి రోజే తీవ్ర జ్వరం కూడా వచ్చింది. దీంతో తల్లిదండ్రులు హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. డాక్టర్లు రకరకాల పరీక్షలు చేసి చివరికి ఆసలు కారణం కనిపెట్టేశారు. గొంతు, గుండె, పొట్ట ప్రాంతాల్లో క్యాన్సర్ గడ్డలు ఉన్నాయనీ, వెంటనే కీమోథెరపీ చేయకపోతే బతకడం కష్టమని గుండెలు బద్ధలయ్యే విషయం చెప్పారు. ఎంతో ఆరోగ్యంగా కళ్ల ముందు తిరుగుతున్న కుమార్తెను క్యాన్సర్ ఆవహించడంతో తల్లిదండ్రులు ఎంతో వేదన అనుభవించారు. ధైర్యం పుంజుకుని గత ఏడాది 10వ తరగతి పరీక్షల సమయంలోనే వారానికి 5 రోజుల చొప్పున నాలుగు వారాల పాటు రేడియేషన్ చికిత్స చేయించారు. ఉదయం పరీక్ష రాసి మధ్యాహ్నం హాస్పిటల్‌కి వెళ్లి చికిత్స తీసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి.కీమోథెరపీ బాధను భరించలేక బాధతో విలవిల్లాడేది సృజనామృత. అయినా ఆసుపత్రికి కూడా పుస్తకాలను వెంటే తీసుకునిమరీ చదువుకుంది. ఇలా టెన్త్ పరీక్షల్లో 600 మార్కులకు గానూ 493 సాధించింది. అనంతరం ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరిన తర్వాత కూడా కీమోలు, రేడియేషన్ల చికిత్స చేయించుకుంటూనే ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు కూడా రాసింది. తాజాగా ఆ ఫలితాలు వెల్లడవడంతో మొత్తం 440 మార్కులకు ఏకంగా 420 మార్కులు సాధించింది. బోటనీ, జువాలజీల్లో 60కి 60 మార్కులు వచ్చాయి. ఆరోగ్యం సహకరించకపోయినా.. తల్లిదండ్రుల సహకారంతో ధైర్యం తెచ్చుకుని తన కల వైపు అడుగులు వేస్తున్నట్లు సృజనామృత చెబుతోంది. ఆమె కల నెరవేరాలని మనం కూడా కోరుకుందాం..

# రైతులకు అదిరే న్యూస్.. పంట రుణాలు పెరిగాయ్..

హైదరాబాద్: రాబోయే వ్యవసాయ సీజన్‌లకు ఎస్ఎల్‌బీసీ(రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ) పంట రుణాలను ఎకరాకు రూ. 2-3 వేలు పెంచింది. ఇప్పటి వరకు రైతులు ప్రణాళిక ప్రకారం రుణాలు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు.. సీడ్ పత్తి రుణాలపై అవగాహన లేకపోవడం కూడా సమస్యగా ఉంది. సీడ్ పత్తి సాగు సాధారణంగా ఒప్పంద ప్రాతిపదికన జరుగుతుంది. దీని కారణంగా బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి అంతగా ఆసక్తి చూపడం లేదని పలువురు రైతులు అభిప్రాయపడుతున్నారు. రైతాంగానికి ఆర్థికంగా చేయూత అందించేందుకు రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) వచ్చే వానాకాలం, యాసంగి సీజన్‌లలో పంట రుణాలపై ఒక స్పష్టమైన ప్రకటన చేసింది. గత సంవత్సరం కంటే ఈసారి ఎకరాకు రూ. 2 వేల నుండి రూ. 3 వేల వరకు రుణ మొత్తాన్ని పెంచాలని ఎస్-ఎల్‌బీసీ నిర్ణయించింది. ఈ రుణ ప్రణాళిక విడుదలైన నేపథ్యంలో.. ఆయా జిల్లాల లీడ్ బ్యాంకులు జిల్లా వార్షిక రుణ ప్రణాళికను ప్రకటించాల్సి ఉంటుంది.ఈ ప్రణాళికలో ప్రతి సంవత్సరం రైతులకు అందించే పంట రుణాలు, టర్మ్ రుణాలు , దీర్ఘకాలిక రుణాల వివరాలను పొందుపరుస్తారు. దీని ఆధారంగానే బ్యాంకులు 2025-26 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగానికి, దాని అనుబంధ రంగాలకు రుణాలను పంపిణీ చేస్తాయి. ఎస్ఎల్‌బీసీ ఖరారు చేసిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం గద్వాల జిల్లాలోని రైతులకు రుణాలు అందించాలని జిల్లా లీడ్ బ్యాంకు అన్ని బ్యాంకులకు ఆదేశాలు జారీ చేయనుంది. వార్షిక రుణ ప్రణాళికకు ఆమోదం తెలిపేందుకు జోగులాంబ గద్వాల జిల్లాలోని బ్యాంకులతో లీడ్ బ్యాంకు ఈ నెల చివరి వారంలో ఒక సమావేశం నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది. అయితే.. ప్రతి సంవత్సరం ప్రణాళిక ప్రకారం రుణాలు అందడం లేదనే ఆరోపణలు రైతుల నుండి వినిపిస్తున్నాయి.అయితే.. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు అందించడానికి కొన్ని బ్యాంకులు ముందుకు రావడం లేదనేది రైతుల ప్రధాన ఆందోళన. మరోవైపు.. సీడ్ పత్తి సాగు చేసేందుకు బ్యాంకులు రుణాలు ఇస్తాయనే విషయం చాలా మంది రైతులకు తెలియదు. సీడ్ పత్తి సాగు సాధారణంగా ఒప్పంద ప్రాతిపదికన జరుగుతుంది. దీని కారణంగా బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి అంతగా ఆసక్తి చూపడం లేదని పలువురు రైతులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో.. గద్వాల జిల్లా లీడ్ బ్యాంకు ఇన్‌ఛార్జ్ మేనేజర్ అయ్యపురెడ్డి మాట్లాడుతూ.. రుణ ప్రణాళిక ప్రస్తుతం తయారీ దశలో ఉందని.. జిల్లా వార్షిక రుణ ప్రణాళిక సమావేశం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రైతుల సమస్యలను, బ్యాంకుల విధానాలను చర్చించి ఒక స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# తిరుమల కొండపై డ్రోన్ కలకలం.. యూట్యూబర్ అరెస్ట్..



అమరావతి : తిరుమల కొండలపై విమానాలు తరచూ ఎగురుతుండటం ఈ మధ్యకాలంలో సర్వ సాధారణమైంది.ఏకంగా శ్రీవారి ఆలయం సమీపంలోనే విమానాల రాకపోకలు సాగించడం భక్తుల కంటపడుతోంది.ఆనంద నిలయం పైనా ఎయిర్ క్రాఫ్ట్ ప్రయాణం భక్తులను కలవరపెడుతోంది. అయితే.. తిరుమల కొండపై విమానాలు ఎగరడం ఆగమ శాస్త్ర విరుద్ధమన్న చర్చ ఎప్పటినుంచో జరుగుతోంది. దీంతో తిరుమల హిల్స్ నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలన్న డిమాండ్ కూడా ఎప్పటినుంచో వినిపిస్తోంది. తిరుమల కొండపై ఆకాశమార్గాన విమాన విహంగం అటుంచితే ఇప్పుడు డ్రోన్ ఎగరడం సంచలనంగా మారింది. ఏడాది క్రితం మాడ వీధుల్లో డ్రోన్ ఎగరడం ఆ తర్వాత వెలుగులోకి రావడంతో టీటీడీ చర్యలు చేపట్టింది.ఇప్పుడు తాజాగా ఓ యూట్యూబర్ తిరుమలలో డ్రోన్ కెమెరా తో చిత్రీకరించడం భద్రతా వైఫల్యాలను మరోసారి ఎత్తిచూపింది. రాజస్థాన్ కు చెందిన ఓ యూట్యూబర్ శ్రీవారి ఆలయ పరిసరాల ప్రాంతాల్లో 10 నిమిషాల పాటు నింగిలో డ్రోన్ తో షూట్ చేశాడు. వెంటనే సమాచారం తెలుసుకున్న విజిలెన్స్ అధికారులు.. యువకుడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న హరినామ సంకీర్తన మండపం వద్ద డ్రోన్ ఎగుర వేసినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు.రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన అన్షుమన్ తరెజా అను ఓ యూట్యూబర్ మంగళవారం సాయంత్రం శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న హరినామ సంకీర్తన మండపం వద్ద డ్రోన్ ఎగురవేసినట్లు టీటీడీ విజిలెన్స్ సిబ్బంది తెలిపారు. వెంటనే అతనిని అదుపులోకి తీసుకుని డ్రోన్ స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించినట్లు ప్రకటనలో తెలిపారు. కాగా, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హైదరాబాద్ నగరంలో.. రెండు సంస్థలపై ఈడీ సోదాలు..




హైదరాబాద్: తెలంగాణలో ఈడీ అధికారులు సురానా ఇండస్ట్రీస్ , దాని అనుబంధ సంస్థ సాయి సూర్య డెవలపర్స్ పై సోదాలు నిర్వహిస్తున్నారు.
హైదరాబాద్‌లోని నాలుగు ప్రాంతాల్లో జరుగుతున్న ఈ తనిఖీలకు చెన్నై నుండి వచ్చిన ఈడీ బృందాలు సహకరిస్తున్నాయి. వేల కోట్ల రూపాయల బ్యాంకు రుణాల ఎగవేతకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై ఈ సోదాలు జరుగుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకంలో భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని ఆరోపణల నేపథ్యంలో కేసు విచారణను ఈడీ అధికారులు వేగవంతం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు బుధవారం తెల్లవారుజాము నుండి విస్తృతంగా సోదాలు నిర్వహిస్తున్నారు.
హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో సురానా ఇండస్ట్రీస్‌తో పాటు దాని అనుబంధ సంస్థ అయిన సాయి సూర్య డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లపై ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. సురానా గ్రూప్‌తో సాయి సూర్య డెవలపర్స్ సన్నిహితంగా పనిచేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో.. ఈడీ అధికారులు నగరంలోని కీలక ప్రాంతాలైన సికింద్రాబాద్, బోయిన్‌పల్లి మరియు జూబ్లీహిల్స్‌లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు.విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ సోదాలు సురానా గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ల నివాసాలతో పాటు సాయి సూర్య డెవలపర్స్ కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ల ఇళ్లలో కూడా కొనసాగుతున్నాయి. ఈడీ ప్రత్యేక బృందాలు.. ముఖ్యంగా చెన్నై నుండి వచ్చిన అధికారులు ఈ సోదాల్లో పాల్గొంటున్నట్లు తెలుస్తోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం.. సురానా గ్రూప్ చెన్నైలోని ఒక ప్రముఖ బ్యాంకు నుండి వేల కోట్ల రూపాయల రుణాన్ని పొందింది.అయితే.. తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా ఇప్పటికే సురానా గ్రూప్‌పై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) కేసు నమోదు చేసింది. తాజాగా.. ఈడీ అధికారులు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన మరింత లోతైన దర్యాప్తులో భాగంగా ఈ సోదాలు జరుపుతున్నట్లు సమాచారం అందుతోంది. ఈ సోదాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడి కావాల్సి ఉంది. ఈడీ అధికారులు త్వరలో దీనిపై మరింత సమాచారం అందించే అవకాశం ఉంది. ఈ దాడులు హైదరాబాద్ యొక్క వ్యాపార వర్గాల్లో తీవ్ర కలకలం సృష్టించాయి.మరోవైపు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకంలో భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని ఆరోపణలు రావడంతో.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సమగ్ర విచారణకు ఆదేశించింది. ఈ మేరకు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఇప్పటికే విచారణ ప్రారంభించారు. పలు ఆధారాలు సేకరిస్తున్నారు. అయితే.. ఈ పథకంలో దాదాపు రూ. 700 కోట్ల మేర అక్రమ లావాదేవీలు జరిగాయని ప్రాథమికంగా తేలడంతో.. ఈ వ్యవహారంలో మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా రంగంలోకి దిగింది.

# ఎన్నో రహస్యాలకు నెలవు పూరీ జగన్నాథ ఆలయం.. రోజూ ఆలయ శిఖరంపై జెండా ఎందుకు మారుస్తారో తెలుసా..



న్యూఢిల్లీ : ఒడిశాలోని పూరి నగరంలో ఉన్న ఒక ముఖ్యమైన హిందూ దేవాలయం జగన్నాథ పూరి ఆలయం. ఈ ఆలయం జగన్నాథుడికి అంకితం చేయబడింది. ఇక్కడ కృష్ణుడు, ఆయన సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రలకు ప్రతి రూపంగా భావిస్తారు. ఇది భారతదేశంలోని నాలుగు ధామ్ తీర్థయాత్ర ప్రదేశాలలో ఒకటి. ఈ క్షేత్రానికి హిందూ మతంలో గొప్ప ప్రాముఖ్యత ఉంది. ఈ ఆలయ నిర్మాణాన్ని 12వ శతాబ్దంలో గంగా రాజవంశానికి చెందిన రాజు అనంతవర్మన్ చోడగంగ దేవ ప్రారంభించగా.. 13వ శతాబ్దంలో అనంగభీమ దేవ %xxx% పూర్తి చేశాడు. ఆలయ గర్భగుడిలో జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర చెక్కతో చేసిన విగ్రహాలు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రతి 12 లేదా 19 సంవత్సరాలకు ఈ విగ్రహాలను నబకలేబారా అని పిలిచే కొత్త విగ్రహాలతో భర్తీ చేస్తారు. ఈ ఆలయం కళింగ నిర్మాణ శైలికి చాలా అందమైన ఉదాహరణ, వక్ర శిఖరాలు, క్లిష్టమైన శిల్పాలతో ఈ ఆలయ సముదాయం చుట్టూ సింగద్వారం, హస్తి ద్వారం, అశ్వ ద్వారం, వ్యాఘ్ర ద్వారం అనే నాలుగు ప్రధాన ద్వారాలతో కూడిన పెద్ద సరిహద్దు గోడ ఉంది. రథయాత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. జగన్నాథ పూరి ఆలయం వైష్ణవ భక్తులకు ఒక ప్రధాన యాత్రా స్థలం. జగన్నాథుడు 'లోక ప్రభువు' అని నమ్ముతారు. ప్రతి సంవత్సరం ఇక్కడ జరిగే రథయాత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. దీనిలో ముగ్గురు దేవతలను భారీ రథాలలో కూర్చోబెట్టి గుండిచా ఆలయానికి తీసుకువెళతారు. ఆలయంలో తయారుచేసిన మహాప్రసాదానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. దీనిని వేలాది మంది భక్తులకు పంపిణీ చేస్తారు. ఈ ఆలయ వంటగది ప్రపంచంలోని అతిపెద్ద ఆలయ వంటశాలలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఈ ఆలయానికి సంబంధించి అనేక రహస్యాలు ఉన్నాయి. వాటిలో ఆలయం పైభాగంలో ఉంచిన జెండా ఎల్లప్పుడూ గాలికి వ్యతిరేక దిశలో ఎగిరిపోతుంది. ఆలయం నీడ రోజులో ఏ సమయంలోనూ కనిపించదు. అందువల్ల జగన్నాథ పూరి ఆలయం ఒక మతపరమైన ప్రదేశం మాత్రమే కాదు.. ఇది భారతదేశ గొప్ప సాంస్కృతిక , చారిత్రక వారసత్వాన్ని కూడా సూచిస్తుంది. ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించడానికి వస్తారు.
జెండా మార్పుకి ఆధ్యాత్మిక ప్రాముఖ్యత
పూరి జగన్నాథ ఆలయంలో ప్రతిరోజూ ధ్వజాన్ని (జెండా) మార్చే సంప్రదాయానికి లోతైన మతపరమైన, సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉంది. ఈ సంప్రదాయం సుమారు 800 సంవత్సరాలుగా కొనసాగుతోంది. దీనికి సంబంధించిన అనేక నమ్మకాలు, రహస్యాలు ఉన్నాయి. జగన్నాథ ఆలయం పైభాగంలో ఉన్న 20 అడుగుల పొడవైన త్రిభుజాకార జెండాను ప్రతిరోజూ మారుస్తారు. ఈ పనిని 'చోళ' కుటుంబం చేస్తుంది. వారు తరతరాలుగా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. ఒకసారి జగన్నాథుడు ఒక భక్తుడి కలలో కనిపించి.. తన జెండా పాతబడిపోయి చిరిగిపోయిందని చెప్పాడని చెబుతారు. మర్నాడు ఆలయ పూజారులు చూసినప్పుడు జెండా నిజంగా చిరిగి పోయి కనిపించింది. అప్పటి నుండి ప్రతిరోజూ ఆలయ శిఖరంపై కొత్త జెండాను ఎగురవేయడం అనే సంప్రదాయం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ప్రతిరోజూ అత్యంత భక్తితో, నిర్వహిస్తారు
జెండాను మార్చడం ఒక సాహసకార్యం
ఆలయ శిఖరంపై జెండాను మార్చే ప్రక్రియ చాలా సాహసోపేతమైనది. నైపుణ్యంతో కూడుకున్నది. సేవకులు ఎటువంటి భద్రతా పరికరాలు లేకుండానే 214 అడుగుల ఎత్తైన ఆలయం శిఖరాన్ని ఎక్కి పాత జెండాను తీసి కొత్త జెండాను ప్రతిష్టిస్తారు. ఈ పని ప్రతిరోజూ జరుగుతుంది. జెండాను మార్చే ఈ సంప్రదాయం హిందువుల విశ్వాసానికి చిహ్నం మాత్రమే కాదు.. ఇది జగన్నాథుడి పట్ల భక్తి, అంకితభావానికి కూడా చిహ్నం. ఈ సంప్రదాయం ఆలయ దైవత్వాన్ని, దాని గొప్పదనాన్ని ప్రతిబింబిస్తుంది.

# పాకిస్థానీ చేతిలో ఇద్దరు తెలంగాణ వాసుల హత్య..

## కిషన్ రెడ్డి లేఖతో రంగంలోకి విదేశాంగ శాఖ



న్యూఢిల్లీ : దుబాయ్‌లో ఓ పాకిస్థానీ యువకుడి చేతిలో తెలంగాణకు చెందిన ఇద్దరు యువకులు దారుణ హత్యకు గురయ్యారు. వారు పనిచేస్తున్న బేకరీలోనే అతి దారుణంగా నరికి చంపాడు. ఈ దాడిలో మరో ఇద్దరు తెలుగు వ్యక్తులు గాయపడ్డారు. ఈ ఘటనపై కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి స్పందించి విదేశాంగ మంత్రికి లేఖ రాశారు. ఈ విషయంలో చొరవతీసుకుని మృతదేహాలను వీలైనంత త్వరగా స్వదేశానికి తీసుకురావడంలో సహకరించాలని కోరారు.దుబాయ్‌లో తెలంగాణకు చెందిన ఇద్దరు తెలుగు యువకులు నిర్మల్ జిల్లాకు చెందిన అష్టపు ప్రేమ్‌సాగర్, నిజామాబాద్ జిల్లాకు చెందిన శ్రీనివాస్ దారుణ హత్య తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ఈ విషయంపై విదేశాంగ మంత్రి జైశంకర్‌తో మాట్లాడనని తెలిపారు. మృతుల కుటుంబాలకు పూర్తి మద్దతు ఇస్తామని కేంద్ర మంత్రి, మృతదేహాలను త్వరగా స్వదేశానికి రప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంలో త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని విదేశాంగ శాఖ కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ విషయంలో కేంద్రమంత్రి జైశంకర్ ఇచ్చిన మద్దతు, సహాయానికి మంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణకు చెందని ఇద్దరు వ్యక్తులు బతుకుదెరువు కోసం దుబాయ్ వెళ్లారు. అయితే వారు పని చేస్తున్నచోటే ఓ పాకిస్థానీ యువకుడు ఇద్దరిని కత్తితో పొడిచి చంపడం కలకలం రేపుతోంది. నిర్మల్ జిల్లా సోన్ ప్రాంతానికి చెందిన ప్రేమ్ సాగర్(40), నిజామాబాద్ జిల్లాకు చెందిన శ్రీనివాస్ దుబాయ్ లోని ఓ బేకరీలో పనిచేస్తున్నరు. అదే బేకరీలో పనిచేస్తున్న ఓ పాకిస్థానీ యువకుడు మతవిద్వేషంతో వీరిద్దరిని అత్యంత దారుణంగా నరికి చంపాడు. ఈ దాడిలో మరో ఇద్దరు తెలుగు వ్యక్తులు గాయపడిట్లు తెలుస్తోంది. గత శుక్రవారం(ఏప్రిల్ 11) ఈ ఘటన జరగ్గా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తెలంగాణ యువకులపై జరిగిన దాడిని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి తీవ్ర ఖండించారు. ఈ విషయంపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌కు కిషన్ రెడ్డి లేఖ రాశారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభ్యర్థనపై విదేశాంగ మంత్రి జైశంకర్ వెంటనే స్పందించారు. దుబాయ్ లోని భారత కాన్సులేట్ అధికారులు.. 'బుర్ దుబాయ్ పోలీస్ స్టేషన్'ను సందర్శించి కేసు వివరాలను తెలుసుకున్నారు. ఏప్రిల్ 11, 2025 నాడు ఈ ఘటనకు సంబంధించి.. ఉద్దేశపూర్వక హత్య కేసుగా నమోదు చేసినట్లు స్థానిక పోలీసులు భారత ప్రభుత్వ అధికారులకు తెలియజేశారు. మోడ్రన్ బేకరీలో పనిచేస్తున్న ఓ పాకిస్థానీ వ్యక్తి.. ఇద్దరు తెలంగాణ వ్యక్తులను అత్యంత దారుణంగా హతమార్చాడు. ఈ ఘటనలో మరో ఇద్దరిని గాయాలైనట్లు భారత కాన్సులేట్ అధికారులకు పోలీసులు వివరించారు. ఆ వెంటనే మృతదేహాలను స్వదేశానికి పంపించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని భారత కాన్సులేట్ అధికారులు.. అక్కడి విచారణాధికారులకు సూచించారు.

# జగన్ హెలికాప్టర్ ఘటన-పోలీసు ముందుకు పైలట్, కోపైలట్..!



అమరావతి: ఏపీలో ఈ నెల 8న మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ హెలికాప్టర్ ధ్వంసం ఘటన తీవ్ర కలకలం రేపింది. సత్యసాయి జిల్లా రామగిరిలో చనిపోయిన వైసీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ వెళ్లిన సమయంలో ఆయన హెలికాప్టర్ పైకి జనం ఎగబడ్డారు. దీంతో హెలికాప్టర్ విండ్ షీల్డ్ ధ్వంసమైంది. ఈ ఘటనతో జగన్ భద్రతా లోపాలు బయటపడ్డాయి. దీనిపై వైసీపీ కేంద్రానికి కూడా ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఇందులో భాగంగా ఆ రోజు హెలికాప్టర్ నడిపిన పైలట్, కో పైలట్ కు విచారణకు రావాలని సత్యసాయి జిల్లా సీకే దిన్నె పోలీసులు నోటీసులు పంపారు. దీంతో వారు ఇవాళ విచారణకు హాజరవుతున్నారు. ఈ నెల 8న జగన్ ను పైలట్, కోపైలట్ హెలికాప్టర్ లో పాపిరెడ్డిపల్లికి తీసుకొచ్చారు. ల్యాండ్ అయిన వెంటనే హెలికాప్టర్ ను వైసీపీ కార్యకర్తలు చుట్టుముట్టారు. దీంతో హెలికాప్టర్ విండ్ షీల్డ్ ధ్వంసం అయింది. అయితే హెలికాప్టర్ దెబ్బతిన్న విషయం పోలీసులకు చెప్పకుండా పైలట్, కోపైలట్ వెళ్లిపోయారు.దీంతో జగన్ పర్యటన రోజు జరిగిన ఈ ఘటనను పోలీసులు తీవ్రంగా పరిగణించారు. ఘటనపై వివరాలు రాబట్టేందుకు పైలట్, కోపైలట్ కు నోటీసులు జారీ చేసి ఇవాళ పిలిపించారు. విచారణలో పైలట్, కో పైలట్ చెప్పే వివరాల ఆధారంగా ఇందులో తప్పెవరిదో తేల్చబోతున్నారు. వైసీపీ ఇప్పటికే దీన్ని జగన్ భద్రతలో పోలీసుల లోపంగా పేర్కొంటూ కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేసింది. దీంతో ఇప్పుడు పోలీసులు తమ విచారణలో ఏం తేల్చబోతున్నారనేది కీలకంగా మారింది.వీఐపీ అయిన జగన్ హెలికాప్టర్ వరకూ జనం వెళ్తుంటే పోలీసులు ఎందుకు అడ్డుకోలేదన్న విషయంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో పోలీసులు తమ తప్పిదాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఏం చెప్పబోతున్నారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. పైలట్, కోపైలట్ తప్పిదం ఉంటే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారనేది కూడా ఉత్కంఠ రేపుతోంది. ఏదేమైనా ఈ ఘటనతో వీఐపీల భద్రతపై రాష్ట్రంలో విస్తృతంగా చర్చ జరుగుతోంది.

# వృద్ధాశ్రమాలు పెరుగుతున్నాయ్... మానవ సంబంధాలు మసకబారుతున్నాయ్



హైదరాబాద్: కన్నవారిని చివరి దశలో కంటికి రెప్పలా కాపాడాల్సిన సంతానం వారిని వృద్ధాశ్రమానికి పరిమితం చేస్తున్నారు. తల్లిదండ్రుల ఆస్తులు పంచుకుంటున్న కొడుకులు, కూతుళ్లు.. కన్నవారి కడుపుకోతను మాత్రం అర్థం చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. యాంత్రికయుగంలో బంధాలు అనుబంధాలు దూదిపింజల్లా తేలిపోతున్నాయి. ఓ ఇంటివారు కాగానే కన్నవారు పరాయివారవుతున్నారు. పిల్లల్ని పసితనం నుంచీ గారంబంగా పెంచి, ఉన్నత చదువులు చదివించి వారిని ఓస్థాయిలో నిలబెట్టేందుకు రెక్కలు ముక్కలు చేసుకున్న తల్లిదండ్రులకు చివరి దశలో ఒంటరిగా మిగిలిపోతున్నారు. ఆర్థికస్థోమత లేక, పెళ్లాం పిల్లల్ని పోషించడమే కష్టమైపోతుందనుకుంటున్నారు కొందరు పుత్రరత్నాలు. చిన్నప్పుడు గోరుముద్దలు తినిపించిన అమ్మానాన్నల్ని వృద్ధాశ్రమానికి చేరుస్తున్నారు. కొంతమంది సంపాదన ఉండి కూడా.. వృద్ధాప్యంలో ఉన్న కన్నవారిని వదిలించుకుం టున్నారు. హైదరాబాద్ నగరంలో గతంలో వేళ్లమీద లెక్కపెట్టే సంఖ్యలో ఉన్న వృద్ధాశ్రమాలు ఇప్పుడు పదుల సంఖ్యకు చేరుకున్నాయి.రెక్కలొచ్చిన పిల్లలు దూరమయ్యారనే వేదనే తప్ప శాపనార్థాలు పెట్టటం లేదెవరూ. మనవళ్లు మనవరాళ్లను చూసుకోలేకపోతున్నామనే ఆవేదన ఉన్నా.. ఎవరి జీవితాలు వారివని సరిపెట్టుకుంటున్నారు. ఎక్కడున్నా తమ పిల్లలు బాగుండాలని కోరుకుంటున్నారు. పిల్లలకు ఇబ్బంది కలగొద్దనే ఉద్దేశంతోనే తామిక్కడ ఉంటున్నామంటున్నారు కొందరు కన్నతల్లులు.చిన్నప్పుడు మా పిల్లలను ఎలా పెంచి పెద్దచేశామో ఇప్పుడు వారు కూడా తమ పిల్లల్ని పెంచి పెద్ద చేయాలి కదా. అందుకే వారికి భారం కాకూడదనే వృద్ధాశ్రమంలో ఉంటున్నామంటున్నారు. ఎవరూ లేక అనాథల్లా వృద్ధాశ్రమంలో ఉంటున్నవారు కొందరైతే.. అందరూ ఉండికూడా అనాథల్లా బతుకుతున్నవారు ఇంకొందరు.అనాథల్లా కాకుండా ఆత్మీయుల్లా చూసుకుంటూ తమకింత నీడనిస్తున్న ఇలాంటి జాయ్ ఫౌండేషన్‌ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాయి పండుటాకులు. ఈ ఫౌండేషన్ లేకపోతే తామెప్పుడో దిక్కులేని చావు చచ్చేవాళ్లమని, తమలాంటివారిని చేరదీసి కన్నబిడ్డలకు దూరంగా ఉన్నామన్న లోటు లేకుండా చూసుకుంటున్న ఫౌండేషన్‌కి రుణపడి ఉంటామంటున్నారు. కొందరు డబ్బున్నవాళ్లు క్షణం తీరికలేనంత బిజీగా ఉండి తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో వదిలేస్తున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడాల్సి రావటంతో తల్లిదండ్రులను తోడు తీసుకెళ్లలేక కొందరు అన్ని సదుపాయాలున్న ఓల్డేజ్ హోమ్స్‌లో చేరుస్తున్నారు. తాము దగ్గర లేమన్న బాధ తప్ప అన్నీ తామే సమకూరుస్తున్నా మంటున్నారు కొందరు. మిడిల్ క్లాస్ వాళ్ళు మాత్రం ఎన్జీవోలు రన్ చేస్తున్న ఉచిత వృద్ధాశ్రమాలలో తల్లిదండ్రులను ఉంచుతున్నారు.దేశ జనాభాలో గణాంకాలను బట్టి 10శాతంమంది వృద్ధులున్నారు. వారిలో 60 సంవత్సరాలు పైబడినవారే ఎక్కువ. అయితే ఈకాలపు యువత పెళ్లి తర్వాత కుటుంబంతో గడపాలని కోరుకోవడం లేదు. విడిగా ఉండాలనుకుంటున్నారు. తమ కెరీర్, సంపాదన, సంతోషం.. వీటిపైనే దృష్టిపెడుతోంది ప్రస్తుత జనరేషన్. ఉన్నోళ్లయినా లేనోళ్లయినా చెప్పుకోవడానికి అందరికీ ఏదో ఒక కారణం. కానీ కన్నవారి గుండెలు ఎంతలా తల్లడిల్లిపోతున్నాయో ఎంతమందికి తెలుసు?!

# ట్రైన్‌లో వెళ్లే వారికి డబ్బులే డబ్బులు!



న్యూఢిల్లీ : నాసిక్‌లోని మన్మాడ్, ముంబై మధ్య నడుస్తున్న పంచవటి ఎక్స్‌ప్రెస్‌లో రైల్వే శాఖ అధికారులు ఏటీఎంను ఏర్పాటు చేశారు. దేశంలోనే మొట్టమొదటి సారి ట్రైన్‌లో ఏటీఎటిఎంను మంగళవారం విజయవంతంగా పరీక్షించినట్లు అధికారులు వెల్లడించారు. ఇగత్‌పురి, కసారా ??మధ్య నెట్‌వర్క్ లేని ప్రాంతంలో రైలు ప్రయాణిస్తున్నప్పుడు ఏటీఎం మిషన్ కొన్ని సార్లు సిగ్నల్ కోల్పోయిందని, అది తప్ప ఈ ఏటీఎం సక్సెస్‌ఫుల్‌గా పనిచేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. "ఫలితాలు బాగున్నాయి. ప్రజలు రైలులో నగదు తీసుకోగలరు. మేం ఏటీఎం పనితీరును పర్యవేక్షిస్తూనే ఉంటాం" అని భూసావల్ డీఆర్ఎం ఇతి పాండే పేర్కొన్నారు. రైల్వే భూసావల్ డివిజన్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రల సహకారంతో ఈ ఏటీఎం ఏర్పాటు చేశారు. రైలులోని 22 కోచ్‌లు వెస్టిబ్యూల్స్ ద్వారా అనుసంధానించబడి ఉన్నందున ట్రైన్‌లో ఏ కోచ్‌లో ఉన్న వారైనా సులభంగా యాక్సెస్ చేయవచ్చు. పంచవటి ఎక్స్‌ప్రెస్ రేక్ 12071 ముంబై-హింగోలి జనశతాబ్ది ఎక్స్‌ప్రెస్‌తో లింకై ఉన్నందున మన్మాడ్-నాసిక్ మార్గం దాటి హింగోలికి సుదూర ప్రయాణీకులకు కూడా ఈ ఏటీఎం అందుబాటులో ఉంటుంది. రెండు రైళ్ల మూడు రేక్‌లను పంచుకుంటాయి. ఆన్-బోర్డ్ ఏటీఎంకు ప్రజల స్పందనను బట్టి దీనిని ఇతర ప్రధాన రైళ్లకు కూడా విస్తరిస్తామని రైల్వే అధికారులు తెలిపారు. అదే జరిగితే.. రైలులో ప్రయాణిస్తూనే మనకు అవసరాల కోసం స్టేషన్‌లో దిగే ముందే డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చు.

# విజయవాడ డోంట్ లైక్ ట్రాఫిక్.. బట్ ట్రాఫిక్ లైక్స్ విజయవాడ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతం శరవేగంతో అభివృద్ధి చెందుతోంది. ఫ్లై ఓవర్లు పూర్తయినా తప్పని ట్రాఫిక్ నరకం తప్పడంలేదు. రాజధాని సెంటర్ ఆఫ్ ది పాయింట్‌గా, గేట్ వేగా విజయవాడ ఉండటంతో నగరంలోకి దారితీస్తున్న ప్రధాన మార్గాలు బందర్ రోడ్డు, ఏలూరు రోడ్డుపై నిత్యం విపరీతమైన వాహనాల రద్దీ ఏర్పడుతోంది. చెన్నై, కోల్‌కతా,హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలు సైతం ఏలూరు రోడ్డు, బందర్ రోడ్డుకు కనెక్టయి ఉండటంతో వాహనాల రద్దీ మరింత పెరిగింది విజయవాడ చుట్టుపక్కల గ్రామాలు నగరంలో కలిసిపోతున్నాయి. రాజధాని ప్రాంతంకావడంతో ప్రజలు కూడా ఎక్కువగా అక్కడ స్థిర నివాసం ఏర్పాటుచేసుకోవాలని కోరుకుంటారు. ప్రజల్లో నెలకొన్న ఈ ట్రెండ్‌తో విజయవాడ క్రమంగా విస్తరిస్తోంది. విద్యా, వ్యాపార, ఉద్యోగాల కోసం వచ్చే వారితో వాహనాల రద్దీ భారీగా పెరిగింది.

**విజయవాడ వేదికగా కొనసాగుతున్న కార్యకలాపాలు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం విజయవాడ వేదికగా కార్యకలాపాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. వీఐపీ, వీవీఐపీల రాకతోపాటు సెలబ్రెటీలు, మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు, సీఎం, డిప్యూటీ సీఎం వివిధ దేశాల నుంచి వచ్చే అంబాసిడర్ల రాకపోకలతో విజయవాడ నిత్యం సందడిగా మారింది. పోలీసులకు ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరించడం కత్తిమీద సాములా మారింది.

**ట్రాఫిక్ రద్దీతో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి**

పెరుగుతున్న వాహనాలు, ట్రాఫిక్ రద్దీతో ప్రత్యామ్నాయ మార్గాలపై నగర ట్రాఫిక్ విభాగం, పోలీసులు దృష్టి సారిస్తున్నారు. పనుల నిమిత్తం నగరంలోకి వస్తున్న వాహనాలను ప్రధాన మార్గాలకు అనుబంధంగా ఉన్న రోడ్లలోకి మళ్లిస్తూ తాత్కాలికంగా ట్రాఫిక్ రద్దీని నియంత్రిస్తున్నారు.

**రూ.3.5కోట్లతో బుడమేరుపై నిర్మించిన వంతెన**

విజయవాడ నగరంతో గ్రామాలను అనుసంధానించడానికి ప్రత్యామ్నాయ రహదారులు నిర్మించాలని ఎప్పటినుంచో ప్రతిపాదనలున్నాయి. ఇందులో భాగంగా 3.5కోట్లతో బుడమేరుపై వంతెన నిర్మించారు. న్యూరాజరాజేశ్వరీపేట నుంచి విజయవాడ రురల్ గ్రామాలకు సులువుగా చేరుకోవడం కోసం బుడమేరుపై నిర్మించిన వంతెనను నిరుపయోగంగా గాలికొదిలేసారు అధికారులు. కోట్ల రూపాయలు వెచ్చించి బ్రిడ్జి నిర్మిస్తే కనీసం పాదచారులకు కూడా ఉపయోగ పడటం లేదని స్థానికులు మండిపడుతున్నారు.

**ఆఘమేఘాలపై బుడమేరుపై బ్రిడ్జి పూర్తి**

గత ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణంకోసం ఇరిగేషన్ శాఖకు నిధులు విడుదల చేయడంతో బుడమేరుపై బ్రిడ్జిని ఆఘమేఘాల మీద నిర్మించారు. బ్రిడ్జిపై చిన్న చిన్న పనులు మినహా నిర్మాణమొత్తం పూర్తి చేశారు. ఇంత వరకు బాగానే ఉంది.. విజయవాడ రూరల్ గ్రామాల నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు, పశ్చిమ బైపాస్ నుంచి న్యూ ఆర్ ఆర్ పేటలోకి వచ్చేందుకు అనుసంధానంగా రహదారి నిర్మాణం జరుగలేదు. రహదారికోసం భూసేకరణ పూర్తి చేయకపోవడంతో బ్రిడ్జి నిరుపయోగంగా మారింది,

**శాఖల మధ్య కొరవడిన సమన్వయం**

ట్రాఫిక్ రద్దీ నివారణ, ప్రత్యామ్నాయ మార్గాలపై అటు కార్పొరేషన్ ఇటు ఇరిగేషన్, పోలీస్ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో బ్రిడ్జి నిర్మాణం కల నెరవేరినప్పటికీ.. కనెక్ట్ చేసే రోడ్డు కల మాత్రం నేటికీ నెరవేరలేదు. కళ్లేదుటే వంతెన ఉన్నాప్రయోజనం లేకుండా పోయిందని నగర వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.బుడమేరుపై నిర్మించిన వంతెన ప్రారంభం కాకుండానే దెబ్బతినే పరిస్థితికి చేరింది. వంతెనకు పైభాగంలో ఇరువైపులా కట్టిన రెయిలింగ్ బీటలు వారింది. ఇప్పటికైనా అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి వంతెనకు ఇరు వైపులా రహదారిని ఏర్పాటు చేసి నిరుపయోగంగా ఉన్న వంతెనకు మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# Bengaluru Metro Work Claims Life, Auto Driver Crushed to Death as Viaduct Falls On Vehicle

A late-night metro construction mishap turned fatal in Bengaluru when a massive viaduct being transported by truck fell and crushed an auto parked by the roadside. The accident claimed the life of the 35-year-old auto driver, Qasim Saab, and has sparked outrage over alleged negligence by metro authorities.The incident occurred around midnight near Kogilu Cross in Yelahanka. Eyewitnesses say the truck, carrying construction material for the Namma Metro, lost balance, causing the viaduct to topple onto the stationary auto. Shockingly, the truck driver fled the scene, abandoning the vehicle and leaving behind chaos and devastation.Local residents rushed to help, but the sheer size of the viaduct made it impossible to rescue Qasim without heavy machinery. Though police arrived quickly, a crane was delayed, further frustrating the crowd. By 2 AM, the crane finally reached the site and Qasim's body was recovered from beneath the debris.Witnesses allege that the lorry had made a sharp turn, which may have caused the viaduct to fall. At the time of the incident, Qasim was reportedly waiting in his auto after dropping off a passenger, likely to collect payment.The Bengaluru Metro Rail Corporation Limited (BMRCL) said,"BMRCL regrets to report a fatal accident that cost the life of an auto driver, who was killed in an unfortunate incident around 12 a.m. last night.'The statement added that the




truck carrying the girder had to brake abruptly to avoid a vehicle that suddenly entered its lane, causing the girder to fall onto the autorickshaw. "Emergency services were immediately deployed, and the driver's body was recovered with the help of cranes. Unfortunately, he was declared dead by medical personnel," it said.BMRCL has assured that the deceased's family will receive compensation in accordance with established protocol.Angry locals have blamed metro officials for failing to follow basic safety protocols during construction activities. Some even resorted to stone-pelting in protest of what they say was "avoidable negligence."A case has been registered at the Yelahanka Traffic Police Station, and efforts are underway to track down the absconding driver.

## 'Laton Ke Bhoot...': UP CM Yogi Attacks Mamata Banerjee Govt Over Murshidabad Violence



Uttar Pradesh Chief Minister Yogi Adityanath has come down heavily on the Mamata Banerjee government over the violence in Murshidabad, which began as a protest against the Waqf Act, last week.

What UP CM Yogi Said?

Speaking at an event in Hardoi, he said, "Bengal is burning. The Chief Minister of the state is silent. She calls rioters 'messengers of peace'. But those who understand only force won't listen to words. In the name of secularism, they have given complete freedom to rioters to create unrest. The entire Murshidabad has been on fire for the last week, yet the government remains silent. Such anarchy must be brought under control,"He then said that "danda" is the "only treatment for rioters". "Laton ke bhoot baaton se kahan manne wale hain (Those who understand only force, won't understand words)," the UP CM added.

Adityanath then attacked the Congress and the Samajwadi Party for remaining mute spectators. He stated, "They (rioters) are issuing threats after threats. They are shamelessly supporting what happened in Bangladesh. If they like Bangladesh, they should go there. Why are they being a burden on India?"The violence that broke out on Friday in three border areas of West Bengal's Murshidabad has taken three lives. Fearing for life, many people homes have fled the region. The rioters have attacked homes and properties, creating unrest.The preliminary probe has revealed the involvement of Bangladeshi infiltrators due to which the MHA is closely working with the state authorities, according to a report in The Times Of India. At least three people have lost in the violence triggered against the Centre's Waqf (Amendment) Act. Many Hindu families have fled to Malda over the communal unrest in the border region.

## SC to Hear Petitions Challenging Waqf Amendment Act 2025 Today

The Supreme Court of India is set to review 73 petitions challenging the Waqf (Amendment) Act, 2025. The hearing is scheduled for Wednesday, April 16. The government argues the amendment is crucial for improving management and transparency of Waqf properties. However, petitioners claim it infringes on Muslim religious rights, disrupts the democratic structure of Waqf boards, and increases government control.Petitioners argue that allowing non-Muslims on the Waqf Board violates community rights. They also oppose changes to the definition of Waqf and the removal of "user-defined Waqf." Concerns include preventing Scheduled Tribes from dedicating Waqf property and fears of losing previous Waqf status for undocumented properties. The amendment grants extensive powers to government officials, raising fears of increased control over Waqf properties.Several political leaders have filed petitions, including Asaduddin Owaisi, Mahua Moitra, Manoj Jha, Mohammad Javed, and Amanatullah Khan. Religious organisations like the All India Muslim Personal Law Board and Jamiat Ulema-e-Hind are also involved. Hindu petitioners such as Hari Shankar Jain and Parul Kheda argue that the law encourages illegal occupation of Hindu religious land.The central government has filed a caveat to ensure no decision is made without their input. Seven state governments support the law, arguing it is non-discriminatory and necessary




for accountability in administration. They believe it will prevent misuse of Waqf property.The bill faced significant opposition in Parliament. In the Rajya Sabha, 128 members supported it while 95 opposed. In the Lok Sabha, 288 were in favour and 232 against. Opposition parties criticised it as an "attack on religious freedom" and a tool for government interference.

## India-China Relations: Warm Welcome For Indian Tourists, Students As Visa Norms Ease

In a move to reconnect people, China has issued over 85,000 visas to Indian citizens between January 1 and April 9. The rise in visas comes as both countries try to improve cultural, business, and academic ties, even though political tensions continue.Chinese Ambassador Xu Feihong shared the news on social media, saying more Indian friends are welcome to visit China. He called the country "open, safe, vibrant, sincere, and friendly."To help more Indians travel to China, the country has made the visa process easier. Indian visitors do not need online appointments anymore and can walk into visa centres on working days. For short trips, people do not need to give their fingerprints. The visa cost has been reduced, and



the approval time is faster.This move is also seen as a way to attract Indian tourists and students. China is a popular place for Indian students, especially for those studying medicine. Travel for studies had stopped during the pandemic, but it is slowly starting again.There is also a bigger reason behind this step. A Chinese spokesperson said India and China should work together to handle global problems, especially with trade. She said both countries must stand against unfair tariffs and protectionism.While problems continue at the India-China border, this step to make travel easier is seen as a friendly gesture. It shows that even if political talks take time, connecting people is still possible.In the end, this change is about more than just visas. It is about building trust between neighbours through travel, learning, and sharing culture. A small step, but one that may help bring both nations closer over time.

# Despite Massive Craze, Thalapathy Comes in Swift Car Without Crowd!



Star heroes are usually accustomed to massive fan following and mad rush when they step out in the public. However, in the case of Tamil superstar Thalapathy Vijay, he appears to have opted to keep himself out of these equations, and the same can be understood with his latest public appearance.In a new video of Thalapathy Vijay, that has started to go viral on social media, he is seen making a very simple and candid appearance in the public without any fan attention or crowd.On the occasion of BR Ambedkar Jayanti today, Thalapathy Vijay stepped out in the Chennai city to pay respects at a statue of Ambedkar. This incident happened earlier in the day today when Vijay came out at around 8 AM to offer respects and prayers to the Ambedkar statue.However, in political terms, such events are planned in a grand manner, and there will be a lot of crowd gathering and momentum leading into the same.But in the case of Thalapathy Vijay, he decided to keep this public event to the bare minimum. Here came out in a simple Maruti Swift car without any sort of mad rush in terms of crowd mobilisation or fan engagement. He simply wanted to keep this event, has a very candid affair, and the same reflected in the vibe that was exhibited while he stepped out.Thalapathy Vijay is one of the most loved stars in Tamil cinema, and he has a humongous fan following. However, he kept all of this at bay at the Ambedkar event today. It was good to see such a huge star following such a humble plan while stepping out in the public as he wanted to stick to the situation that was in play rather than go all out.

# Anna Konidela Completes Auspicious Tirumala Trip



Anna Konidela, wife of Andhra Pradesh Deputy Chief Minister Pawan Kalyan, had the divine darshan of Lord Venkateswara Swamy, the presiding deity of Kaliyuga, at Tirumala earlier in the day today. In the early hours of Monday, she entered the temple through the Vaikuntham Queue Complex and participated in the sacred Suprabhata Seva.Following the darshan, Vedic scholars offered her Veda Ashirvachanam (blessings) at the Ranganayakula Mandapam, and temple authorities presented her with Srivari theertha prasadams. She also performed a coconut offering (mokku) in front of the Akhilandam, located opposite the temple, as a mark of fulfilling her vow.Later, around 10 a.m, Anna Konidela visited the Matrusri Tarigonda Vengamamba Nithyannadanam Complex. On behalf of her son, Konidela Mark Shankar, she handed over a generous donation of Rs. 17 lakh to the Tirumala Tirupati Devasthanams (TTD) officials towards the Nithyannadanam (daily free meal service) scheme.As a gesture of humility and devotion, she personally served annaprasadam (meals) to the devotees and also dined along with them. TTD Additional EO Sri Venkaiah Chowdary was present during the occasion.This happens to be one of the auspicious events in the Konidela household as they've recently experienced a hiccup in the form of Mark Shankar's injury. Now, this has been marked with the auspicious Tirumala trip.

# Are Indian Students Going To US At Fault? What's The Media Narrative?



For a long time now, the international studies culture has been aggravating in the Indian community. This is getting bigger and better by the day but things are looking shady now as Trump has started to tighten the regulations on student life culture.Many Indian students go to America to study and build a better future. But some make mistakes like drunk driving, fighting with roommates, loud parties, using drugs, or breaking traffic rules are bound to happen. In the U.S., these actions can lead to visa cancellation and even deportation in the current day market.A few students did these things and lost their visas and this has become a topic of conversation. But instead of understanding the real reasons, some Indian media and social media are blaming the U.S. government, creating panic among parents which is not right.Every country has rules. If we break them, we must face the consequences for the same. Just like Sundar Pichai and Satya Nadella followed the law and made India proud, today's students must also act responsibly. Only then will their journey to the U.S. have real meaning.Media should spread awareness, not fear, it must be primarily understood. They should explain what really happened, not show only shocking headlines just for the sake of views. Students must remember their goals - to study and succeed.If they follow the rules and behave responsibly, they will earn respect and keep their visa. Let's not blame others for our mistakes. Let's act wisely and make our families and country proud. This must be the main narrative that must be carried by the media.

# Most Challenging Period Ahead For SRH!




Hyderabad has been one of the most entertaining teams in the ongoing season of IPL, but the results have not been going entirely their way in the previous games. On top of that, things are starting to look challenging for the team now as multiple challenges await in the due course.In this context, the latest scheduling that has been put up in front of Hyderabad is leaving fans very anxious. In fact, the three upcoming games for Sunrisers Hyderabad in the upcoming schedule is very tight and challenging.Hyderabad will be facing Mumbai in the next game at the famous Wankhede Stadium and facing this rampant Mumbai side in their home ground is not an easy task.If that is not enough, it must also be noted that Hyderabad will be facing Chennai Super Kings in the very next game, and this is going to be another crucial encounter.And then comes this strange encounter as Sunrisers will be facing Mumbai in another game that will be happening at the Hyderabad International Stadium. This will be the second game against Mumbai Indians in such a short span.Hyderabad will have to face two champion holders of IPL in the three upcoming games, and this is going to be a huge challenge for the playoff run of the Hyderabadi side. It has to be seen if the site would be able to overcome these challenges in the three upcoming games.

# Trump Going Hard In USA: Tough Time For Telugu Films ?



The Donald J Trump administration in the United States is going particularly hard against the student community that has been operating in the country. First, it was the restrictions that were placed on part-time work culture.This was followed by intense imposition of the visa regulations, as there were reports that the visas were getting cancelled for reasons like drunk drinking, domestic violence and any cases that can be filed on the students.Considering the fact that there is a tough time for the Visa issuance process and also the financial cut down with the imposition of part-time restrictions, Indian students in the United States have been facing a rather complex time.It is evident that President Trump is going particularly hard against the immigration population, and this includes the Indian student community. And considering the situation that is happening in the United States, it must be noted that Indian students will think twice before indulging in entertainment activities like films.Considering the financial irregularities and also the kind of apprehension that are associated with public behaviour, it needs to be said that Indian students might be in a spot of bother now.They have much bigger problems to deal with in their personal lives than indulging in cinema activities. So it has to be seen if the ongoing drive in the United States will potentially trigger a downfall in the Telugu cinema ticket sales across the country.










# నా హార్ట్ బీట్ పెరిగిపోయింది.. ఇలాంటివి తట్టుకోలేను ప్లీజ్..!: రికీ పాంటింగ్



ఐపీఎల్ 2025లో భాగంగా తాజాగా జరిగిన మ్యాచులో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై పంజాబ్ కింగ్స్ అద్భత విజయం సాధించింది. స్వల్ప స్కోర్లు నమోదైన ఈ మ్యాచ్‌లో 16 పరుగుల తేడాతో పంజాబ్ కింగ్స్ గెలుపొందింది. అయితే ఈ విజయంపై పంజాబ్ కోచ్ రికీ పాంటింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈ వయసులో తనకు ఇలాంటి మ్యాచులు చూడాల్సిన అవసరం లేదని అన్నాడు.

**100 శాతం పక్కా...**

"నా హార్ట్ రేట్ (హృదయ స్పందన) చాలా పెరిగింది. నాకు ఇప్పుడు 50 ఏళ్లు వచ్చాయి. ఈ వయసులో ఉన్నప్పుడు ఇలాంటి థ్రిల్లింగ్ మ్యాచ్‌లు చూడాల్సిన అవసరం లేదు. 112 పరుగుల లక్ష్యాన్ని 16 పరుగులు తేడాతో కాపాడుకున్నాం. కొన్ని సందర్భాల్లో ఇలాంటి స్వల్ప లక్ష్య ఛేదనలు సగం మ్యాచ్ అయ్యాక చాలా కష్టంగా మారతుందని, మా జట్టు సభ్యులకు చెప్పాను. పిచ్ కష్టంగానే ఉంది. గేమ్ మొత్తం చూస్తే ఇది అర్థమవుతుంది. బ్యాటింగ్ చేయడం అంత ఈజీ కాదు. అయితే చాహల్‌కు గత మ్యాచ్‌లో భుజానికి గాయం అవ్వడంతో ఈ మ్యాచ్‌కు ముందు ఫిట్‌నెస్ టెస్టు చేశారు. ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు అతడిని పక్కకు పిలిచి కళ్లలోకి చూస్తూ.. నువ్వు ఫిట్‌గానే ఉన్నావా అని అడిగాను. అప్పుడతడు 100 శాతం బాగానే ఉన్నానని చెప్పాడు. ఈ మ్యాచ్‌లో చాహల్ ప్రదర్శన అద్భుతం. ఒకవేళ ఈ మ్యాచ్‌లో మేం ఓడిపోయినా.. సెకండ్ హాఫ్‌లో మా ఆటగాళ్ల ప్రదర్శన చూసి పొగడకుండా ఉండలేను. వారు అద్భుతంగా ఆడారు."

**చెత్తగా ఉంది...**

"కానీ మా బ్యాటింగ్ చాలా చెత్తగా ఉంది. షాట్‌ల సెలక్షన్, ప్లాన్ అమలు చేసిన విధానం బాలేదు. కానీ మా ఆటగాళ్లు ఫీల్డింగ్‌కు వచ్చాక నాకు ఉపశమనం కలిగింది. వికెట్లు తొందరగా తీశారు. ఈ మ్యాచ్ ప్రతిఒక్కరూ చూడాలి. ఎందుకంటే మ్యాచ్‌పై ఎలా నమ్మకం కలిగి ఉండాలో తెలుస్తుంది. ఒకవేళ విజయం దగ్గరి వరకు వచ్చి ఓడిపోతే, సీజన్‌లో అదే డిఫైనింగ్ మమెంట్ అవుతుందని, ఆటగాళ్లకు ఎప్పుడూ చెబుతుంటాను. ఇప్పుడు అదే జరిగింది. మ్యాచ్ సగం పూర్తవ్వగానే.. ప్రపంచంలోని చాలా మంది గెలుస్తామో లేదో అని అనుమానంగా ఉంటారు. కానీ మా ప్లేయర్లు సాధించారు. మా వాళ్లకే ఈ క్రెడిట్ దక్కుతుంది. ఈ రాత్రి అద్భుతం చేశారు. ఇలాంటి విజయాలు ఎప్పుడూ చాలా స్వీట్ గా ఉంటాయి. ఐపీఎల్‌లో నేను చాలా మ్యాచ్‌లకు కోచ్‌గా వ్యవహరించాను. అయితే ఈ విజయం మాత్రం నాకు ఎప్పుడూ ది బెస్ట్ గా నిలిచిపోతుంది." అని పాంటింగ్ చెప్పుకొచ్చాడు.

# నన్ను క్షమించండి, తప్పు నాదే!: రహానె

ఐపీఎల్ 2025లో భాగంగా తాజాగా జరిగిన స్వల్ప స్కోర్ల మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ అద్భుత విజయం సాధించింది. 16 పరుగుల తేడాతో కోల్‌కతా నైట్‌రైడర్స్‌ను ఓడించింది. హర్షిత్ రాణా (3/25), వరుణ్ చక్రవర్తి (2/21), నరైన్ (2/14) దెబ్బకు.. మొదట బ్యాటింగ్ కు దిగిన పంజాబ్ కింగ్స్ 15.3 ఓవర్లలో 111 పరుగులకే కుప్పకూలింది. ప్రభ్‌సిమ్రన్ సింగ్ (15 బంతుల్లో 30బీ 2ఐ4, 3ఐ6) కాస్త రాణించాడు. లక్ష్య ఛేదనలో చాహల్‌తో (4/28) పాటు యాన్సెన్ (3/17) చెలరేగడంతో .. కోల్‌కతా 15.1 ఓవర్లలో 95 పరుగులకే ఆలౌట్ అయిపోయింది. రఘువంశీ ( 28 బంతుల్లో 37బీ 5ఐ4, 1ఐ6) ఒక్కడే ఫర్వాలేదనిపించాడు.అయితే ఈ స్వల్ప స్కోర్ల మ్యాచులో కోల్‌కతా నైట్ రైడర్స్ ఔట్ అవ్వడంపై కెప్టెన్ అజింక్యా రహానే నిరాశను వ్యక్తం చేశారు. పంజాబ్ కింగ్స్ 111 పరుగుల స్కోరును డిఫెండ్ చేసి, కేకేఆర్‌ను 95 పరుగులకే ఆలౌట్ చేయడంపై రహానే మాట్లాడుతూ.. జట్టు బ్యాటింగ్ వైఫల్యానికి తానే బాధ్యత వహిస్తానని అన్నాడు. "చెప్పడానికి ఏమీ లేదు. జరిగినదంతా అందరం చూశాం. ప్రయత్నించినప్పటికీ ఓటమిచెందడనం ఎంతో నిరాశగా ఉంది. ఈ ఓటమికి నేనే బాధ్యత తీసుకుంటాను. తప్పు షాట్ ఆడాను. అయినప్పటికీ బంతి స్టంప్స్‌ను తాకలేదు. ఎల్బీడబ్ల్యూ తర్వాత అంగ్‌క్రిష్‌తో మాట్లాడినప్పుడు, అంపైర్ కాల్ అయ్యే అవకాశం ఉందని చెప్పాడు. కానీ నేను ఆ సమయంలో అవకాశం తీసుకునేందుకు సిద్ధంగా లేను.""మేము బ్యాటింగ్ చెత్తగా చేశాం. పూర్తి బాధ్యత మేం వహిస్తాం. బౌలర్లు నిజంగా అద్భుతం చేశారు. పంజాబ్ బ్యాటింగ్ లైనప్ ను 111 కే కట్టడి చేశారు. ఈ వికెట్‌పై స్వీప్ షాట్ ఆడడం కష్టంగా ఉంది. ఫుల్ ఫేస్‌తో బ్యాటింగ్ చేయడం బెటర్. ఇంటెంట్ కొనసాగాలి.. కానీ క్రికెట్ షాట్స్ ఆడాలి. అయినా ఆ సమయంలో నా మనసులో చాలా ఆలోచనలు ఉన్నాయి. ఇది మాకు సులభమైన ఛేధన అనుకున్నాం. డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లిన తర్వాత, నన్ను నేను కామ్ గా ఉంచుకుని,జట్టుతో ఏం మాట్లాడాలనేది ఆలోచించాలి. ఇంకా టోర్నమెంట్ లో చాలా మ్యాచులు మిగిలి ఉన్నాయి. తప్పుల్ని సరి చేసుకుని, ముందుకు సాగాలి," అని పేర్కొన్నాడు.

# స్టైలిష్ లుక్‌లో అందాల శృతి

కమల్ హాసన్ నట వారసురాలు శృతి హాసన్ ఇండస్ట్రీలో ఇప్పటికే తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది. కమల్ కూతురు అనే బ్రాండ్ ఇమేజ్ ఆమెకు మొదటి నుంచి లేదు. సొంత ఇమేజ్‌తోనే, సొంత ప్రతిభతోనే నటిగా రాణిస్తూ, ఆఫర్లు దక్కించుకుంటూ వచ్చింది. మొదటి సినిమా హిందీలో చేయడంతో పాటు, మొదటి సినిమాలోనే బికినీ ధరించడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. స్టార్ కిడ్స్ అంటే ఎంట్రీ మరోలా ఉంటుంది. కానీ శృతి హాసన్ అందరిలా కాదు. ఆమె ప్రత్యేకంగా సినిమాలు చేసింది, ప్రత్యేక పాత్రలు, ప్రత్యేక పాటల్లోనూ నటించడం ద్వారా పాన్ ఇండియా స్టార్ హీరోయిన్స్ జాబితాలో చోటు దక్కించుకుంది.హిందీ సినిమా ఇండస్ట్రీలో నటిగా ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత తెలుగు, తమిళ్ భాషల్లో నటించింది. తెలుగులో ఈమె నటించిన గబ్బర్ సింగ్ సూపర్ హిట్ అయింది. పవన్ తో చేసిన ఆ సినిమా శృతి హాసన్‌కు మొదటి సూపర్ హిట్ అనే విషయం తెల్సిందే. ఆ సినిమా తర్వాత బలుపు, ఎవడు, రేసు గుర్రం, శ్రీమంతుడు, క్రాక్ ఇలా చాలా సినిమాల్లో నటించింది. హీరోయిన్‌గా ఈమె నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద కొన్ని సూపర్ హిట్‌గా నిలవగా, కొన్ని నిరాశ పరిచాయి. అయినా ఈమె కెరీర్‌లో వరుస ఆఫర్లు దక్కించుకుంది. ఐటెం సాంగ్స్‌కి సైతం భారీ పారితోషికం దక్కించుకున్న అరుదైన ఘనత ఈమెకు దక్కింది అనడంలో సందేహం లేదు.సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా అందమైన ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా 24 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న శృతి హాసన్ తాజాగా మరోసారి స్టైలిష్ అవతార్‌లో ఫోటోలను షేర్ చేసింది. ఇతర హీరోయిన్స్‌కి చాలా భిన్నంగా ఈమె ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ ఉంటుంది. అందమైన ఫోటోలు, వీడియోలను ఈమె షేర్ చేయడం కాకుండా విభిన్నంగా ఉన్న ఔట్ ఫిట్‌లను ఈమె ధరించి వైరల్ అవుతూ ఉంటుంది. ఇలాంటి ఔట్ ఫిట్స్ కేవలం శృతి హాసన్‌కే సాధ్యం అంటూ చాలా మంది సెలబ్రెటీలు ముఖ్యంగా హీరోయిన్స్ అనుకుంటారు అంటే శృతి ఏ రేంజ్ స్టైలిష్ ఔట్ ఫిట్‌ను ధరిస్తుందో అర్థం చేసుకోవచ్చు.తాజాగా విభిన్నమైన యాష్ కలర్ ఔట్ ఫిట్‌ను ధరించి, లూజ్ హెయిర్‌తో మెడలో యాష్ కలర్ పులి గోరును ధరించి ఉన్న శృతి హాసన్ స్టైల్ ఐకాన్‌గా కనిపిస్తుంది. సాధారణంగా హీరోయిన్స్ ఇలాంటి ఔట్ ఫిట్స్‌కి ప్రిపర్ చేయరు. కానీ ఈమె మాత్రం చాలా ధైర్యంగా ఇలాంటి ఫోటోలను సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ ఉంటుంది అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈమెకు ఉన్న ఫాలోయింగ్ ఇలాంటి ఫోటోలతో మరింతగా పెరగడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈమధ్య కాలంలో తెలుగుతో పాటు, హిందీ, ఇతర భాషల్లోనూ కొత్త ప్రాజెక్ట్‌లకు కమిట్ అయింది.



# చూడముచ్చటగా అందాల రాశి

'ఊహలు గుసగుసలాడే' సినిమాతో తెలుగు సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ రాశి ఖన్నా. అంతకు ముందు తెలుగులో మనం, హిందీలో మద్రాస్ కేఫ్ సినిమాల్లో నటించింది. ఆ రెండు సినిమాలు పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. కానీ 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో నటిగా విమర్శకుల ప్రశంసలు దక్కించుకోవడంతో పాటు, కమర్షియల్ బ్రేక్‌ను సొంతం చేసుకుంది. దాంతో ఈ అమ్మడు తెలుగు సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్‌గా బిజీ



అయింది. అందమైన ఈ అమ్మడికి టాలీవుడ్‌లో యంగ్ హీరోలకు జోడీగా వరుస సినిమాలు చేసే అవకాశం దక్కింది. అంతే కాకుండా టైర్ 2 హీరోలకు మోస్ట్ వాంటెడ్‌గా మారింది.ఒకానొక సమయంలో కాస్త బరువు ఎక్కువగా ఉన్న రాశి ఖన్నా సౌత్ ఇండస్ట్రీలో సక్సెస్‌ల కోసం, ఆఫర్ల కోసం సన్నబడింది. సహజ పద్దతిలో వర్కౌట్స్ చేస్తూ బరువు తగ్గింది. బరువు తగ్గి, సన్నగా నాజూకుగా కనిపించడం ద్వారా టాలీవుడ్‌లో మరిన్ని సినిమాలను ఈ అమ్మడు సొంతం చేసుకుంది. రాశి ఖన్నా ఈ మధ్య కాలంలో తెలుగు సినిమాల కంటే హిందీ, తమిళ్ సినిమాల్లో నటిస్తోంది. ప్రస్తుతం తెలుగు కదా అనే ఒకే ఒక సినిమాలో నటిస్తోంది. ఆ సినిమాపై చాలా ఆశలు పెట్టుకుని ఎదురు చూస్తుంది. హిందీలో ఈ అమ్మడు సినిమాలు చేసినా పెద్దగా ప్రయోజనం ఉండటం లేదు. తెలుగులో ఈమె దక్కించుకున్న విజయాలను మరే భాషలోనూ దక్కించుకోలేక పోయింది.ఇన్‌స్టాగ్రామ్‌లో 12 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న రాశి ఖన్నా రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి తన క్యూట్ అందమైన ఫోటోను షేర్ చేసింది. చీర కట్టులో, పాపట బిల్ల పెట్టుకుని, సింపుల్ హెయిర్ స్టైల్‌తో, చేతికి గాజులు ధరించి పద్దతైన అమ్మాయిగా రాశి ఖన్నా లుక్‌తో మెస్మరైజ్ చేసింది. వావ్ అంటూ ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోయే విధంగా స్టిల్ ఇచ్చింది. అలా సైడ్‌కి చూస్తూ ఉన్న రాశి ఖన్నాను నెటిజన్స్ తెగ లైక్ చేస్తున్నారు. రాశి ఖన్నా షేర్ చేసిన కొన్ని గంటల్లోనే లక్షకు పైగా లైక్స్‌ను దక్కించుకుంది. ఈమె అందంకు ఎంతో మంది లవ్ ఈమోజీలు షేర్ చేస్తూ తమ అభిమానం పంచుకున్నారు.తెలుగులో ఈమె ఊహలు గుసగుసలాడే సినిమా తర్వాత జోరు, జిల్, శివం, బెంగాల్ టైగర్, సుప్రీమ్, హైపర్, జై లవకుశ, ఆక్సీజన్, టచ్ చేసి చూడు ఇలా వరుసగా పెద్ద సినిమాల్లో నటించడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. పలు సినిమాలు సూపర్ హిట్ కాగా కొన్ని సినిమాలు యావరేజ్ టాక్‌ను సొంతం చేసుకున్నాయి. కానీ ఈమె స్టార్ హీరోకు జోడీగా జై లవకుశలో తప్ప మరే సినిమాలో నటించే అవకాశాన్ని దక్కించుకోలేక పోయింది. నటిగా ప్రస్తుతం బిజీగా ఉన్నప్పటికీ ఇంకాస్త జోరు పెంచాల్సిన అవసరం ఉందనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. ఇంత అందంగా ఉన్న రాశి ఖన్నాకు తెలుగులో మరిన్ని ఆఫర్లు రావాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# స్పీడు పెంచిన 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' హీరో

డైరెక్టర్‌గా తన మార్కు సినిమాలతో ఆకట్టుకున్న తమిళ యువ దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ లవ్ టుడేతో హీరోగా మారి తమిళంతో పాటు తెలుగులోనూ బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకున్నాడు. ఈ సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించిన ప్రదీప్ ఆ క్రేజ్‌తో తాజాగా రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ మూవీ చేయడం తెలిసిందే. తమిళంలో డ్రాగన్‌గా, తెలుగులో రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్‌గా రిలీజ్ అయిన ఈ మూవీ రెండు భాషలలోనూ బ్లాక్ బస్టర్ అనిపించుకుని రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టింది.హీరోగా బ్యాక్ టు బ్యాక్ హిట్‌లని దక్కించుకున్న ప్రదీప్ ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ ఫేవరేట్. న్యూ కాన్సెప్ట్‌లతో సినిమాలు చేయాలని ఎదురు చూస్తున్న దర్శకులకు ప్రదీప్ రంగనాథన్ ఇప్పుడు వన్ అండ్ ఓన్లీ ఆప్షన్‌గా నిలవడంతో ఆయనతో సినిమాలు చేయాలని కొత్త దర్శకులు, పేరున్న యంగ్ డైరెక్టర్లు ప్రస్తుతం క్యూ కడుతున్నారు. ఇందులో భాగంగానే ప్రదీప్ రంగనాథన్ మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.లవ్ ఇన్సురెన్స్ కంపనీ పేరుతో రూపొందుతున్న ఈ సినిమాకు నయనతార భర్త విఘ్నేష్ శివన్ దర్శకుడు. విఘ్నేష్ శివన్, నటుడు, దర్శకుడు ఎస్.జె.సూర్య, ప్రదీప్ రంగనాథన్ ఈ ముగ్గురు కలిసి ఈ మూవీకి రచన చేశారు. నయనతారతో పాటు మరో ముగ్గురు ఈ మూవీని నిర్మిస్తున్నారు. కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీకి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.సైన్స్ ఫిక్షన్ రొమాంటిక్ కామెడీగా రూపొందుతున్న మూవీ షూటింగ్ పూర్తయింది. ఇటీవలే మలేషియా వెళ్లిన టీమ్ అక్కడ పలు కీలక సన్నివేశాలను పూర్తి చేసింది. ఈ షెడ్యూల్‌తో ఈ మూవీ షూటింగ్ మొత్తం పూర్తయింది. ఈ విషయాన్ని టీమ్ అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాతో ప్రదీప్ రంగనాథన్ హీరోగా హ్యాట్రిక్ హిట్‌ని దక్కించుకోవడం ఖాయం అని కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఎస్.జె. సూర్య, యోగిబాబు, మిస్కిన్, గౌరీ జి.కిషన్, ఆనంద్ రాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. త్వరలోనే ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST.(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH.
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM